అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:04 సంచిక :353 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శనివారం- 16 -ఆగస్టు - 2025

## శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన్ చక్ర.

## ఎర్రకోట వేదికగా మోదీ

- దేశీయ సాంకేతికతో వచ్చే పదేళ్లలో మిషన్ సుదర్శన్ చక్రను అభివృద్ధి చేస్తామని ప్రధాని మోదీ చెప్పారు.
- నిఘా, సైబర్ ప్రొటక్షన్‌తో ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉంటాడని భావిస్తున్నట్టు చెప్పారు.



న్యూఢిల్లీ: భారత్‌ను ఎలాంటి ముప్పు నుంచైనా రక్షించేందుకు బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా మిషన్ 'సుదర్శన్ చక్ర' ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. దేశీయ సాంకేతికతో వచ్చే పదేళ్లలో దీనిని అభివృద్ధి చేస్తామని చెప్పారు. నిఘా, సైబర్ ప్రొటక్షన్‌తో ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉంటాడని భావిస్తున్నట్టు చెప్పారు. ఈ వ్యవస్థ శత్రువులు, ఉగ్రవాదాలను నుంచి కీలక ప్రదేశాలను కాపాడుతుందని భరోసా ఇచ్చారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తిగా ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. దేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై జాతీయజెండాను ఎగురువేసిన అనంతరం జాతినుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఇజ్రాయెల్ 'ఐరన్ డోమ్', అమెరికా ప్రతిపాదిత 'గోల్డెన్ డోమ్' తరహాలో ప్రధాని ప్రకటించిన డిఫెన్సివ్ బ్లాంకెట్‌గా 'సుదర్శన్ చక్ర' ఉండనుంది.

## ప్రపంచ వేదికపై భారత్‌కు సముచిత గౌరవం లభిస్తోంది




- భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రపంచ నేతలు
- భారత్ సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే అన్న పుతిన్
- శుభాకాంక్షలు తెలియజేసిన ఫ్రాన్స్

ఢిల్లి : భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.

## రాహుల్ బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించారని మండిపాటు



- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాహుల్ రాకపోవడంపై దుమారం
- భారత్ వ్యతిరేకి రాహుల్ అంటూ బీజేపీ విమర్శలు
- ఎర్రకోట వేడుకలకు రాహుల్ గైర్హాజరు.. 'పాకిస్థాన్ ప్రేమికుడు' అంటూ బీజేపీ ఫైర్!

ఢిల్లి : 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హాజరుకాకపోవడం తీవ్ర రాజకీయ దుమారం రేపింది. ఈ అంశంపై బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. రాహుల్ గాంధీ ఒక 'పాకిస్థాన్ ప్రేమికుడు' అని, ఆయనకు జాతీయ ప్రాముఖ్యత ఉన్న కార్యక్రమాలపై గౌరవం లేదని ఘాటుగా విమర్శించింది. ఢిల్లీలోని ఎర్రకోటలో జరిగిన ప్రధాన వేడుకలకు రాహుల్ గాంధీ, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే దూరంగా ఉన్నారు. దీనిపై బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా తీవ్రంగా స్పందించారు. "రాహుల్ గాంధీ ఒక పార్ట్‌టైమ్ రాజకీయ నాయకుడు. జాతీయ పర్వదినం రోజున కూడా ఆయన బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారు. దేశ వ్యతిరేక శక్తులతో సమావేశం కావడానికి ఆయనకు సమయం ఉంటుంది కానీ, దేశం గర్వపడే వేడుకల్లో పాల్గొనడానికి మాత్రం తీరిక ఉండదు" మిగతా..2లో

## ఫామ్‌హౌస్‌కు చేరుకున్న కవిత




- బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం కేసీఆర్.. పార్టీ కీలక నేతలతో శనివారం ఎర్రవల్లిలోని సమావేశం కావాలని నిర్ణయించారు.
- అలాంటి వేళ.. ఆ పార్టీ ఎమ్మెల్సీ, కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి ఎర్రవల్లిలోని ఫామ్‌హౌస్‌కు చేరుకున్నారు.

సిద్ధిపేట, ఆగస్టు 15: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ ను కలుసుకున్నారు.

## ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం

- కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందన్న సీఎం రేవంత్ రెడ్డి
- బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని కేంద్ర ప్రభుత్వానికి గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు వెల్లడి



హైదరాబాద్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి గోల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగురవేశారు. భారత ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలు త్యాగం చేసిన మహనీయులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రపంచ నగరాలతో పోటీ పడే నిర్ణయాలతో తెలంగాణను ముందుకు తీసుకువెళుతున్నామని అన్నారు. అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామన్న సీఎం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని పేర్కొన్నారు. మిగతా..2లో

## ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు



- ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి డేట్ ఫిక్స్
- పూర్తయిన ఇళ్లను ప్రారంభించనున్న సీఎం రేవంత్
- నియోజకవర్గాల్లో కార్యక్రమం ప్రారంభించనున్న ఎమ్మెల్యేలు

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. నిర్మాణాలు పూర్తైన ఇళ్లలో ఈ నెలఖారులోగా లబ్ధిదారులకు ప్రవేశాలు చేసేలా గృహనిర్మాణ శాఖ సన్నాహాలు చేస్తోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుకొండ మండలం బెండలపాడులో 21వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సరాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు సమాచారం. అనంతరం మిగిలిన చోట్ల స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలు పూర్తయిన ఇళ్లను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా పూర్తి చేయడానికి అధికారుల ప్రయత్నాలు మిగతా..2లో

## మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు..

బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది.

అది దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ప్రాంతాలలో కొనసాగుతోందని

విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి నాగభూషణం వెల్లడించారు.



విశాఖపట్నం, ఆగస్టు 15: బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. అది దక్షిణ ఒడిశా, ఉత్తర కోస్తా తీరాలు, వాయువ్య, పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ప్రాంతాలలో కొనసాగుతోందని విశాఖపట్నం తుఫాన్ హెచ్చరిక కేంద్రం అధికారి నాగభూషణం వెల్లడించారు. మిగతా..2లో

## జమ్మూకాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్ .. 60కి చేరిన మృతుల సంఖ్య

చోసితి గ్రామంలో ఎటుచూసినా భయానక దృశ్యాలే కనిపిస్తున్నాయి.

హఠాత్తుగా వచ్చిన వరదలకు దాదాపు గ్రామమంతా తుడిచిపెట్టుకుపోయింది.



మృతదేహాలు, క్షతగాత్రులతో ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది.

ఢిల్లి : జమ్మూకాశ్మీర్‌లోని చషోటి గ్రామంలో క్లౌడ్ బరస్ట్ పెను విషాదం మిగిల్చిన సంగతి తెలిసిందే. క్లౌబ్ బరస్ట్ కారణంగా పదుల సంఖ్యలో జనం ప్రాణాలు పోగొట్టుకోగా.. దాదాపు 200 మంది గల్లంతు అయ్యారు. శుక్రవారం మధ్యాహ్నం నాటికి మృతుల సంఖ్య 46 నుంచి 60కి చేరింది. మిగతా..2లో

## ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే

- మహిళలకు ప్రత్యేక యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.
- మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని తెలిపారు.
- కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.




విజయవాడ, ఆగస్టు 15: ఆవకాయ పట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా.. అది మహిళలతోనే సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం కింద

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అడ్డులేదు

## సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం

- విజయవాడ మున్సిపల్ స్టేడియంలో 79వ స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన సీఎం
- అధికారం చేపట్టిన ఏడాది కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్‌కు బాటలు



అమరావతి : కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేకపోవటంతో పాటు, అభివృద్ధికి అడ్డు, సుపరిపాలనకు పోటీ కూడా లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇది ఆల్ టైం రికార్డ్ అని అభివర్ణించారు. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోందని తెల్చిచెప్పారు. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించామన్నారు. అధికారం చేపట్టిన ఏడాది కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్‌కు బాటలు వేసేలా తొలి రోజు నుంచి పని చేస్తున్నామని వెల్లడించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడారు. 79వ స్వాతంత్ర్య దిన వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా భారతీయులకు, మిగతా..2లో

## 'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం

ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన సీఎం చంద్రబాబు, పవన్, లోకేశ్

'స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం చుట్టిన సీఎం చంద్రబాబు

మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేష్




అమరావతి : మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లి గుహల వద్ద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం 'స్త్రీ శక్తి' పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్?లు పాల్గొన్నారు. మహిళల ఉచిత ప్రయాణానికి జీరో ఫేర్ టికెట్ జారీని సీఎం ప్రారంభించారు. అనంతరం మహిళలకు జీరో ఫేర్ టిక్కెట్ ఇచ్చి వారితో కలిసి విజయవాడ పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్?లు బస్సులో ప్రయాణించారు. ఉచిత బస్సు ప్రయాణం కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు. అడుగడుగునా మంగళహారతులతో మంగళగిరి మహిళలు ఘనస్వాగతం పలికారు. డీజే, తీన్ మార్ నృత్యాలతో మిగతా..2లో

# స్త్రీ శక్తి' పథకానికి శ్రీకారం

పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సంబరాలు జరిపి కార్యకర్తలు మాస్ జాతర చేశారు. ఉండవల్లి గుహలు, ఉండవల్లి సెంటర్, తాడేపల్లి ప్యాలెస్, తాడేపల్లి సెంటర్, కనకదుర్గ వారధి మీదుగా పీఎన్‌బీఎస్ సిటీ టెర్మినల్ వరకూ చంద్రబాబు, పవన్, లోకేశ్ బస్సు ప్రయాణం సాగింది. చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్? బస్సు ప్రయాణ మార్గంలో పోలీసులు భద్రత కట్టుదిట్టం చేశారు. బస్సు ప్రయాణించే ప్రయాణించే మార్గంలో మూడు పార్టీల జెండాలతో ఘనంగా స్వాగత ఏర్పాట్లు చేశారు. ప్రతీ సెంటర్?లో 'థాంక్యూ సీఎం సర్' అంటూ మహిళల నినాదాలతో మంగళగిరి నియోజకవర్గం మార్మోగింది. మహిళలు తాడేపల్లి ప్యాలెస్ వద్దకు పెద్దఎత్తున చేరుకుని చంద్రబాబు, పవన్ కల్యాణ్?, లోకేశ్?లు ప్రయాణించే బస్సుకు ఘన స్వాగతం పలికారు. తాడేపల్లి జగన్ నివాసం సమీపంలో చంద్రబాబు, నారా లోకేశ్?, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్? చిత్రపటాలకు నేతలు, కార్యకర్తలు పాలాభిషేకం చేశారు. అయిదు రకాల బస్సుల్లో ఉచిత ప్రయాణం: మహిళలు 5 రకాల బస్సుల్లో రాష్ట్రమంతటా ఉచిత ప్రయాణం చేసేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. పల్లె వెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచిత ప్రయాణం చేయవచ్చు. ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణించే అవకాశం ఉంది. ఆధార్, ఓటరు, రేషన్ కార్డు చూపించి బస్సులో ప్రయాణించొచ్చు. 'స్త్రీ శక్తి' పథకం ద్వారా 2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందనుండగా, పథకం అమలు వల్ల ప్రభుత్వంపై ఏటా 1,942 కోట్ల భారం పడనుంది. ఉచిత బస్సు ప్రయాణాన్ని ట్రాన్స్‌జెండర్లకూ వర్తింపు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన్ చక్ర..

# ఎర్రకోట వేదికగా మోదీ

ఇటీవల ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇండిగ్రేటెడ్ ఎయిర్ కమాండ్, కంట్రోల్ సిస్టమ్‌తో సుమారు 100 గంటల సేపు పాక్ క్షిపణులను సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఈ క్రమంలో భారత్‌ను ఎలాంటి ముప్పునైనా రక్షించేందుకు మిషన్ సుదర్శన్ చక్రను ప్రధాని మోదీ ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. '2035 నాటికి ఈ రక్షణ కవచాన్ని (సుదర్శన్ చక్ర) విస్తరించడం, పటిష్టం చేయడం, ఆధునీకరించడం చేస్తాం. శ్రీకృష్ణుని స్ఫూర్తితో సుదర్శన్ చక్ర మార్గాన్ని ఎంచుకున్నాం. పూర్తి రీసెర్చ్‌తో అభివృద్ధి చేసి, దేశీయంగానే దీనిని రూపొందిస్తాం. ప్రతి పౌరుడు దీనికింద సురక్షితంగా ఉన్నట్టు భావిస్తాడు' అని మోదీ తెలిపారు.

### సుదర్శన్ చక్ర ప్రత్యేకతలు

సుదర్శన్ చక్రను బహుళ అంచెల భద్రతా వ్యవస్థగా రూపొందించనున్నారు. అత్యాధునిక నిఘా, సైబర్, కీలక ప్రదేశాల రక్షణలు ఇందులో ఉంటాయి. ప్రభుత్వ రక్షణ పరిశోధనా సంస్థలు, ప్రైవేటు కంపెనీల భాగస్వామ్యంతో ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా ఈ వ్యవస్థను రూపొందించనున్నారు.

## రాహుల్ బాధ్యతా రాహిత్యంగా

# వ్యవహరించారని మండిపాటు

అని ఆయన ఆరోపించారు. బీజేపీ ఎంపీ, మరో అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కూడా రాహుల్ తీరును తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీకి దేశ వ్యతిరేక ధోరణులు ప్రదర్శించడం కొత్తేమీ కాదని, ఇది వారి చరిత్రలోనే ఉందని అన్నారు. జాతీయ ప్రాముఖ్యత ఉన్న సందర్భాలను అవమానించడం ద్వారా రాహుల్ గాంధీ అదే పరంపరను కొనసాగిస్తున్నారని విమర్శించారు. అయితే, రాహుల్ గాంధీ తన పార్లమెంట్ నియోజకవర్గమైన కేరళలోని వయనాడ్‌లో ముందుగా నిర్ణయించుకున్న కార్యక్రమంలో పాల్గొనేందుకే ఢిల్లీ వేడుకలకు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. తన నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని సమాచారం. అయినప్పటికీ, జాతీయ వేడుకకు ఆయన గైర్హాజరు కావడంపై బీజేపీ నేతలు తీవ్ర విమర్శలు గుప్పిస్తుండటంతో ఈ అంశం రాజకీయంగా వేడెక్కింది.

# మళ్లీ మూడు రోజుల పాటు వర్షాలు..

వీటి ప్రభావంతో రాగల మూడు రోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అయితే శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల్లో ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు పడే అవకాశముందని చెప్పారు. ఈ నేపథ్యంలో తీరం వెంబడి గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నారు. అలాగే కోస్తా తీర ప్రాంతంలోని అన్ని ప్రధాన పోర్టులలో మూడవ నెంబర్ ప్రమాద హెచ్చరిక ఇప్పటికే జారీ చేశారని వివరించారు. చేపల వేటకు సముద్రంలోకి వెళ్లవద్దంటూ మత్స్యకారులకు సూచించారు. భారీ వర్షాలు, వరదలు కారణంగా.. రాష్ట్రంలో దాదాపుగా నదులన్నీ పొంగి ప్రవహిస్తున్నాయి. ఇక ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణానదిలో నీరు గరిష్టానికి చేరింది. దీంతో ఆ నీటిని దిగువకు వదిలారు. ఈ నేపథ్యంలో ఆ నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అలాగే శ్రీశైలం జలాశయం జలకళను సంతరించుకుంది. మరో వైపు భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అప్రమత్తమైంది. ఆ క్రమంలో జిల్లా ఉన్నతాధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడ ఎటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టింది.

## ఆగస్టు 21 నుంచి ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవాలు

: రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు మొత్తం 44 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో 4వేల ఇళ్ల పనులు చివరి దశకు చేరుకున్నాయి. వీటిలో సాధ్యమైనన్ని ఇళ్లను నెలాఖరు లేగా పూర్తి చేసి ప్రారంభించాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా హైదరాబాద్? మినహా మొత్తం 3.68 లక్షల ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేయగా అందులో 3.13 లక్షల మంజూరు పత్రాలు జారీ చేశారు. వాటిలో 1.96 లక్షల గ్రౌండింగ్? అయ్యాయి. పునాది దశలో 85వేలు, గోడ దశలో 10వేలు ఉండగా 98,969 (26.85శాతం) ఇళ్లు పురోగతిలో ఉన్నాయి. లబ్ధిదారులు అన్ని విషయాలు తెలుసుకునేలా వెబ్?సైట్? : మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని లబ్ధిదారులకు తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ముఖ్యంగా ఇళ్ల పురోగతి, బిల్లుల మంజూరుకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఆన్?లైన్?లో తెలుసుకునేలా వెబ్?సైట్?లో అప్?డేట్? చేయనున్నారు. అందుకు ఈ నెల 9వ తేదీ నుంచి పలు మార్పులు చేస్తూ వచ్చింది. దీని ప్రకారం లబ్ధిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా తమ ఇళ్ల గురించి పూర్తి సమాచారాన్ని ఇంట్లోనే ఉండి తెలుసుకోవచ్చు. ఇంకా ఆ వివరాన్నీ తెలుగు, ఇంగ్లీష్?, హిందీ మాధ్యమాల్లో అందుబాటులో ఉంటాయి. దీంతో ఎవ్వరైనా సమాచారాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు. బిల్లులు జమ కాకపోవడానికి పలు కారణాలు : పలు జిల్లాల్లో నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు ఇప్పటివరకు మొదటి దశకు సంబంధించి బిల్లులు ఖాతాల్లో జమకాలేదు. దీంతో వారు అధికారులు, కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ ఆందోళనకు గురవుతున్నారు. ఇందిరమ్మ ఇంటిని రద్దు చేశారా? సాంకేతిక కారణాలతో బిల్లులు నిలిచాయా? అన్న వివరాలు తెలియక అయోమయానికి గురవుతున్నారు. అప్పులు చేసిన ఇళ్లను ప్రారంభించిన వారు ఆవేదనకు గురవుతున్నారు. బిల్లులు రాక, ఇళ్లు పూర్తవ్వక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే లబ్ధిదారులు బ్యాంకు వివరాలు తప్పుగా ఇవ్వడం, ఖాతాలు ఇన్?యాక్టివ్?గా ఉండడం వంటి తదితర కారణాలతో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందని అధికారులు గుర్తించారు. అందుకే ఇలాంటి విషయాలు లబ్ధిదారులు తెలుసుకోవడానికి వెబ్?సైట్?లో మార్పులు చేశారు. లబ్ధిదారులు తమ ఫోన్, ఆధార్, రేషన్ కార్డు, అప్లికేషన్ నంబర్లలో దేనితోనైనా లాగిన్ అయి వివరాలు తెలుసుకోవచ్చు. దీంతో ఇంటి నిర్మాణ బిల్లులు ఎక్కడ పెండింగులో ఉంది? ఏ అధికారి పర్యవేక్షిస్తున్నారు? వంటి వివరాలు ఆన్‌లైన్‌లో సులువుగా తెలిసిపోతుంది. బిల్లు ఏ కారణంతో బిల్లు నిలిచిపోయిందన్న విషయాన్ని లబ్ధిదారులు కార్యాలయం చుట్టూ తిరగకుండా తాను ఉన్నచోటు నుంచే స్వయంగా తెలుసుకొని లోపాలను సరిదిద్దుకునే అవకాశం కూడా ఉంది.

# ఫామ్‌హౌస్‌కు చేరుకున్న కవిత



ఈ మేరకు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం నాడు ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. కవిత చిన్న కుమారుడు ఉన్నత విద్య కోసం అమెరికా వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అతడికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం ఇప్పించేందుకు కవిత అత్తింటివారితో కలిసి ఫామ్ హౌస్‌కు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున తన కుమారుడితో కలిసి.. కవిత అమెరికాకు బయలుదేరి వెళ్లనున్నారు. 15 రోజులపాటు కవిత అమెరికాలో ఉండనున్నారు. కుమారుడిని అమెరికా యూనివర్శిటీలో జాయిన్ చేసి.. కొన్ని రోజులు ఆమె అక్కడే ఉండి.. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి రానున్నారు. ఇప్పటికే కవిత పెద్ద కుమారుడు అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్న తర్వాత.. కవిత తన కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్ బయలుదేరి వెళ్లనున్నారు. మరోవైపు మాజీ సీఎం కేసీఆర్ పార్టీలోని కీలక నేతలను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు రావాలని ఆదేశించారు. దీంతో కేటీఆర్, హరీష్ రావులతోపాటు పలువురు కీలక నేతలు ఇప్పటికే ఎర్రవల్లికి పయనమయ్యారు. మరికొద్ది రోజుల్లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికల అంశంపై చర్చించనున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీ సమావేశాలు, కాళేశ్వరం ప్రాజెక్ట రిపోర్ట్ తదితర అంశాలపై చర్చించే అవకాశమున్నట్లు సమాచారం. బీఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏప్రిల్‌లో వరంగల్ వేదికగా ఆ పార్టీ భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభ అనంతరం ఆ పార్టీ చీఫ్ కేసీఆర్‌కు ఆయన కుమార్తె కవిత లేఖ రాయడం.. ఆ లేఖ ఇటీవల బహిర్గతం కావడంతో.. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీజేపీ పార్టీలకు ఆయుధం దొరికినట్లు అయింది. అంతేకాకుండా.. బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు ఈ లేఖ ద్వారా బహిర్గతమైనట్లు అయింది. దీంతో కవితతో కేసీఆర్, కేటీఆర్‌లు అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం సైతం సాగుతోంది. అలాంటి వేళ.. కవిత శుక్రవారం ఎర్రవల్లిలోని తన తండ్రి ఫామ్‌హౌస్‌కు చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# కూటమి ప్రభుత్వంలో అభివృద్ధికి అడ్డులేదు

మొదటి పేజి తరువాయి



ప్రపంచంలోని తెలుగు వారికి, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం పొందిన 8 దశాబ్దాల కాలంలో దేశంలో అనేక మార్పులు జరిగాయన్నారు. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా అనేక ఎత్తుపల్లాలను చూసిందని గుర్తు చేశారు. సంక్షేమం- అభివృద్ధి- సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చిందని సీఎం చంద్రబాబు చెప్పారు. 2014లో రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడటంతో కొత్త సవాళ్లతో రాష్ట్ర ప్రయాణం సాగిందని వివరించారు. 2024 ఎన్నికల్లో 'ప్రజలు గెలవాలి- రాష్ట్రం నిలవాలి' అనే ఎన్డీఏ నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన తీర్పునిచ్చి నిశబ్ద విప్లవాన్ని సృష్టించారని సీఎం తెలిపారు.

'ఆదాయార్జన పై దృష్టి పెట్టండి' - అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

'పేదల సేవలో' కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటి వద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన బిడ్డ చదువుకోవాలని కలలుకనే పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని రూ. 10వేల కోట్లతో అమలు చేస్తున్నామని ప్రకటించారు. అన్నదాత సుఖీభవ పథకంలో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశామని చెప్పారు. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు మేర ఈ పథకం ద్వారా అందించామన్నారు. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తూ, ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చామని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నామన్నారు. 16,347 పోస్టులతో నిర్వహించిన మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరకు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేశామని చెప్పారు. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చి, 204 అన్నా క్యాంటీన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపుతున్నామన్నారు. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచి ఆలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించామని చెప్పారు.

అవకాశాలు కల్పిస్తే గిరిజనులు అద్భుతాలు సృష్టిస్తారు: సీఎం చంద్రబాబు

40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. మేనిఫెస్టోలో చెప్పినట్లు కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించామని చంద్రబాబు వెల్లడించారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తూ, మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించామన్నారు. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని వివరించారు. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చామని స్పష్టం చేశారు. 'అడవితల్లి బాటలో' కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టిన మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో అనుసంధానం చేస్తున్నామని వెల్లడించారు. ఇమామ్‌లకు 10,000, మౌజన్లకు 5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నామన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తూ మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని చెప్పారు. ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించామన్నారు. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని, వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. 6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచి, ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నామని వెల్లడించారు. ఉచిత ఇసుక విధానం అమలు చేస్తూ భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టి, ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించామన్నారు.

### నేతన్నలకు గుడ్?న్యూస్? - ఏటా రూ.25 వేలు - కొత్త పథకం ప్రకటించిన సీఎం

ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకునే మద్యం పాలసీని రూపొందించి, నాణ్యమైన, బ్రాండెడ్ మద్యం విక్రయాలు జరిగేలా చూస్తున్నామని చెప్పారు. నవ్యాంధ్రకు దిగ్గజ ఐటీ కంపెనీలైన గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయని వివరించారు. ప్రజాపాలనలో సాంకేతికతను విస్తృతం చేసి, వాట్సప్ గవర్నెన్స్ 'మన మిత్ర' ద్వారా పరిపాలనలో కొత్తదనాన్ని తీసుకొచ్చి 700 పౌర సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో త్వరలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తామన్నారు. మనది డెడ్ ఎకానమీ కాదు గుడ్ ఎకానమీ అని తేల్చిచెప్పారు. ఆర్థికశక్తిగానే కాకుండా, సైనిక శక్తిలోనూ మనమేంటో ఆపరేషన్ సింధూర్‌తో నిరూపించామన్నారు. శత్రుదేశాలు తూటాలు పేల్చితే మిసైళ్లతో బదులిచ్చిన మన త్రివిధ దళాలకు జై కొడదామని పిలుపునిచ్చారు. తవ్విన కొద్దీ గత ప్రభుత్వ తప్పులు, అప్పులు, అవకతవకలు, అక్రమాలు వెలుగు చూస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం 5 ఎళ్లు రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని మండిపడ్డారు. ఏపీ బ్రాండ్ దెబ్బతీసి, వ్యవస్థల్ని నిర్వీర్యం చేయటంతో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 10లక్షల కోట్ల రూపాయల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారని దుయ్యబట్టారు. 5ఎళ్లు ఎక్కడా అభివృద్ధి చేయకపోగా, రహదారుల గుంతలు కూడా పూడ్చలేదని విమర్శించారు.

'ఈ నెలలో 2 పథకాలు - త్వరలోనే మరిన్ని నామినేటెడ్ పదవులు'

వరదను భరించాలి కానీ, వరద నీటితో ప్రయోజనం పొందకూడదంటే ఎలా కుదురుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లిస్తూ, సముద్రంలోకి వృధాగాపోయే నీటినే వినియోగిస్తామని వివరించారు. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకు నష్టం వాటిల్లదని పునరుద్ఘాటించారు. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. ప్రకాశం జిల్లాను కరువు నుంచి బయటపడేసే వెలుగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, వచ్చే ఏడాది జూలై కల్లా సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నామని వెల్లడించారు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే దిగువ రాష్ట్రంగా ఆ నష్టాలను, కష్టాలను భరిస్తున్నామని, దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకని నిలదీశారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించిందన్నారు. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించామని తెలిపారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ విధానంతో ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్, రియల్ టైమ్ మానిటరింగ్ విధానాలతో ప్రజారోగ్యానికి సంజీవనిగా వైద్యశాఖను తీర్చిదిద్దామని వెల్లడించారు. మానవత్వంతో స్పందించి సీఎం సహాయ నిధి నుంచి ఇప్పటివరకూ రూ. 552 కోట్లు అందించామన్నారు. రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్లుగా నగరాలు, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేసి, 100 గజాల్లోపు స్థలాల్లో ఎటువంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటిని నిర్మించుకునే అవకాశాన్ని కల్పించామన్నారు.

# ఆవకాయ పెట్టాలన్నా.. అంతరిక్షంలోకి వెళ్లాలన్నా..అది మహిళలతోనే

మొదటి పేజి తరువాయి

ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తోపాటు మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. అద్భుతాలన్నీ మహిళలతోనే సాధ్యమవుతాయన్నారు. మహిళలకు ప్రత్యేక వర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతోందని గుర్తు చేశారు. మహిళలకు సాధికారత కల్పించిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడేదని తెలిపారు. కొంత మంది మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నారంటూ వైసీపీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సాక్షిగా తన తల్లిని అవమానించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సొంత చెల్లితో రాఖీ కట్టించుకోని అన్న.. మహిళల గురించి మాట్లాడుతున్నారంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తోలు తీస్తామని హెచ్చరించారు. గతంలో మద్యపాన నిషేధం చేస్తానని ఓ రాక్షసుడు చెప్పాడన్నారు. కానీ..జే బ్రాండ్స్ తీసుకొచ్చి ప్రజల ప్రాణాలు తీశారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. తల్లి,చెల్లిని పట్టించుకోని వ్యక్తి..ఇతర మహిళలకు న్యాయం చేస్తారా? అంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. తల్లి మీద కేసు గెలిస్తే.. సంబరాలు చేసుకున్నారంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్‌పై మంత్రి లోకేష్ నిప్పులు చెరిగారు. తల్లి చెల్లికి న్యాయం చేశాకే నా గురించి మాట్లాడాలని వారిని కోరుతున్నానంటూ వైసీపీ అగ్రనాయకత్వానికి లోకేష్ కియర్ కట్‌గా స్పష్టం చేశారు. భూమి కంటే ఎక్కువ భారం మోసేది మహిళలేనన్నారు. మహిళల అభ్యున్నతికి పాటు పడుతున్నది టీడీపేనేనని పేర్కొన్నారు. మహిళలకు ఆస్తిలో సగం వాటా అమలు చేసింది కూడా టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. మహిళల పేరిట ఇళ్ల పట్టాలు, సంక్షేమ పథకాలు అమలు చేసింది సీఎం చంద్రబాబేనని చెప్పారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసింది కూడా సీఎం చంద్రబాబే అన్నారు. మహిళలను అన్ని విధాలా అభివృద్ధి చేసేలా చంద్రబాబు చర్యలు తీసుకున్నారని వివరించారు. మహిళలను కించ పరిచేలా సీరియళ్లు ,చిత్రాలు రాకుండా చట్టాన్ని తీసుకురావాలని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర చీఫ్ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు ఉచిత బస్సు ప్రయాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఇవ్వడమే కానీ.. తీసుకోవడం తెలియని గొప్ప వారు మహిళలని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. స్త్రీ లకు ఎంతగానో ఉపయోగపడే పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు కొత్త ఒరవడిని ప్రారంభించారన్నారు. ప్రజలు ఆనందంగా ఉంటే చాలు.. అదే కోటి వరాల జల్లు అని సీఎం చంద్రబాబు భావిస్తారని తెలిపారు. హ్యాపినెక్ట్స్ ఇండెక్స్‌ను అమలు చేస్తున్నది సీఎం చంద్రబాబేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం

మొదటి పేజి తరువాయి




1947 ఆగస్టు 15న మాజీ ప్రధాని నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందని, దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం అని గుర్తు చేశారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నేడు ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నామని, ఆనాడు పెద్దలు వేసిన పునాదులతోనే నేడు దేశం సుసంపన్నంగా ఉందని ఆకాంక్షించారు.

### ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం : సీఎం రేవంత్ రెడ్డి

పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలతో సాగుతోందని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నామని, సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన అని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నామని, సన్నబియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదని పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని రేవంత్? రెడ్డి చెప్పారు. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్న సీఎం రేషన్ షాపులు పేదవాడి ఆకలి తీర్చే భరోసా కేంద్రాలుగా మారాయని తెలిపారు. రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు : గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టామని, రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుని సగర్వంగా నిలబడ్డామని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. విత్తనాలు వేసేనాటికే రైతుల ఖాతాల్లో రైతుభరోసా ఇచ్చామని, పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశామని తెలిపారు. రైతు పండించిన చివరిగింజ వరకు ధాన్యం సేకరిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్న సీఎం ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారని తెలిపారు. కాళేశ్వరం నుంచి నీరు రాకపోయినా : కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించామని సగర్వంగా చెప్పారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, కోయిల్‌సాగర్‌తో వరి పండిస్తున్నట్లు తెలిపారు. పేదల సొంతింటి కల ఇందిరమ్మ ఇళ్లతో నెరవేరుస్తున్నామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు వారికి సొంతింటి కలను దూరం చేసిందని సీఎం రేవంత్? రెడ్డి దుయ్యబట్టారు. నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నట్లు తెలిపారు. మధ్యవర్తులు లేకుండా పేదరికమే ప్రామాణికంగా లబ్ధిదారుల ఎంపిక జరిగిందని అన్నారు. బీసీ బిల్లులు ఆమోదించండి : సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ డీఎన్ఏలోనే ఉందని, సామాజిక కుల, ఆర్థిక, రాజకీయ, విద్య సర్వేను ఒక యజ్ఞంలా చేశామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సామాజిక సర్వే చేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని చేశామని, మార్చి 2న బిల్లులు తెచ్చామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బీసీ బిల్లులను త్వరగా ఆమోదించాలని గోల్కొండ కోటపై నుంచి మరోసారి విజ్ఞప్తి చేస్తున్నట్లు రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. లక్ష కోట్లు వృథా చేశారు : గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదన్న రేవంత్? రెడ్డి, మన వాటా సాధించే వరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదని అన్నారు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరి నీళ్ల గురించి ఆలోచిస్తామని, నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసిందని దుయ్యబట్టారు. రూ.లక్ష కోట్లు వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవటం అనేది జరగదని తేల్చి చెప్పారు.

# ప్రపంచ వేదికపై భారత్‌కు సముచిత గౌరవం లభిస్తోంది: పుతిన్ ప్రశంస

మొదటి పేజి తరువాయి



ముఖ్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ సాధించిన విజయాలను కొనియాడుతూ, ప్రపంచ వేదికపై దేశానికి 'సముచిత గౌరవం' లభిస్తోందని ప్రశంసించారు. ఫ్రాన్స్, అమెరికాతో దేశాల అధినేతలు కూడా భారత్‌కు అభినందనలు తెలియజేశారు. "ఆర్థిక, సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలతో పాటు ఇతర అనేక రంగాల్లో భారతదేశం సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే. అంతర్జాతీయ వేదికపై మీ దేశానికి గొప్ప గౌరవం లభిస్తోంది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకుంటూ, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తామని పుతిన్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌తో తమ దేశానికి ఉన్న బలమైన బంధాన్ని గుర్తుచేసుకున్నారు.

### జమ్మూకాశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్ .. 60కి చేరిన మృతుల సంఖ్య

చనిపోయిన వారిలో ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు కూడా ఉన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం కనిపిస్తోంది. సంఘటన జరిగిన ప్రాంతంలో సహాయక చర్యలు ఊపందుకున్నాయి. ఆర్మీ కూడా సహాయక చర్యల్లో భాగమైంది. ఇప్పటి వరకు 160 మందిని రక్షించినట్లు తెలుస్తోంది.

### ఒమర్ అబ్దుల్లాకు ప్రధాని మోదీ ఫోన్ కాల్

ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఉదయం జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాలతో క్లౌడ్ బరస్ట్ విషాదంపై ఫోన్ చేసి మాట్లాడారు. అక్కడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అవసరమైనంత సాయం చేస్తానని ప్రకటించారు. ఈ మేరకు ఒమర్ అబ్దుల్లా తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఇప్పుడే ప్రధాని నరేంద్ర మోదీనుంచి నాకు కాల్ వచ్చింది. కిస్త్‌వార్‌లోని పరిస్థితుల గురించి ఆయనకు వివరించి చెప్పాను. అధికారులు తీసుకుంటున్న చర్యలను కూడా వివరించాను. ఆయన మద్దతు, సాయానికి మా ప్రభుత్వం, బాధిత ప్రజలు ఎంతో రుణపడి ఉంటారు' అని పేర్కొన్నారు.

### భక్తులే బాధితులు

దేశం నలుమూలల నుంచి భక్తులు పెద్ద ఎత్తున కిస్త్‌వార్‌లోని మాచైల్ మాత ఆలయానికి వస్తూ ఉంటారు. యాత్రకు వెళ్లే వారికి చషోటి గ్రామమే బేస్ పాయింట్. ఇక్కడ యాత్రికుల కోసం సామూహిక వంటశాలలు ఏర్పాటు చేస్తారు. భక్తులు ఇక్కడే వాహనాలు వదిలి, కాలినడకన మాచైల్ మాత గుడికి వెళతారు. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా మెరుపు వరదలు రావడంతో భక్తుల టెంట్లు, దుకాణాలు, వసతి సౌకర్యాలు, సెక్యూరిటీ అవుట్ పోస్టులన్నీ కొట్టుకుపోయాయి. భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది.

# జై హెూ. జై హెూ పాటపై స్నేహా సొసైటీ మానసిక దివ్యాంగుల డ్యాన్స్

అబ్బురపడిన జిల్లా కలెక్టర్, పోలీసు కమిషనర్ సాయి చైతన్యలు

బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న సిద్ధయ్య, జ్యోతిలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్వాతంత్ర్య దినోత్సవం వేళ నిజామాబాద్ లో అద్భుత ఘట్టం ఆవిష్కృతం అయ్యింది. నిజామాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ఇందుకు వేదికగా నిలిచింది. జై హెూ. జై హెూ అంటూ సాగిన పాటపై మానసిక దివ్యాంగులు చేసిన డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మానసిక దివ్యాంగుల ప్రదర్శన తిలకించారు. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్యలు సైతం ప్రదర్శనను చూసి మానసిక వికలాంగులను అభినందించారు. నిజామాబాద్ నగరంలోని స్నేహా సొసైటీ మానసిక దివ్యాంగుల సంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా 75 మంది మానసిక వికలాంగులు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అద్భుతంగా నృత్యం చేసి ప్రతిభ కనబరిచారు. రాష్ట్రంలోనే తొలిసారిగా మానసిక దివ్యాంగులు ఇండిపెండెన్స్ డే ప్రభుత్వ కార్యక్రమంలో ప్రదర్శన ఇచ్చారు. స్నేహా సొసైటీ కార్యదర్శి ఎస్.సిద్ధయ్య అందుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల ప్రిన్సిపల్ రాజేశ్వరిలు కార్యక్రమంలో పాల్గొన్నారు. బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ చేతుల మీదుగా ప్రదర్శనకు గానూ సిద్ధయ్య, జ్యోతిలు ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందుకున్నారు. వాస్తవానికి వారు అందరిలాంటి వారు కాదు. మానసిక వికలాంగులు. సమాజంలో చిన్న చూపునకు వివక్షకు గురవుతున్న వారు. అయినా స్నేహా సొసైటీ ఆధ్వర్యంలో అనేక నైపుణ్యాలు పొందుతున్నారు. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా స్నేహా సొసైటీ ద్వారా వారి నృత్య కళా నైపుణ్యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే అవకాశం వచ్చింది. జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఈ అవకాశం ఇప్పించి అరుదైన గౌరవం సొంతం చేసుకున్నారు. కలెక్టర్ ప్రత్యేక చొరవతో మానసిక దివ్యాంగులు ప్రతిభను చూపించినందుకు స్నేహా సొసైటీ తరఫున సిద్ధయ్య జ్యోతిలు ఆనందం వ్యక్తం చేశారు.

# నిర్మాణాలు చేద్దాం... అనుమతులు తర్వాత చూద్దాం

అక్రమ నిర్మాణాలకు అధికారుల వత్తాసు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మున్సిపల్ లో అక్రమ నిర్మాణాలు జోరందుకుంటున్నాయి.నిర్మాణాలు చేసిన తరువాత అనుమతుల కోసం మున్సిపల్ కార్యాలయాల చుట్టూ నిర్మాణాల యజమానులు తిరుగుతున్నారు.మున్సిపల్ పరిధిలో నిర్మాణాలు జరిగితే పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు తమకెందుకు...వారే మున్సిపల్ కార్యాలయానికి వస్తారులే అని లైట్ తీసుకుంటున్నారు.పలువురు వికారాబాద్ పట్టణంలో మైయిన్ రోడుకు వదలాల్సిన స్థలాలను కూడా వదలకుండా నిర్మాణాలు సాగిస్తున్నారు.అధికారులు ఎవ్వరైనా అడ్డుకునే ప్రయత్నాలు చేసినా వారు అధికార పార్టీ నాయకుల పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారు.ముఖ్యంగా వికారాబాద్ పట్టణంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు పెద్ద ఎత్తున్న చేపడుతున్నట్లు తెలుస్తుంది."కలెక్టర్ కార్యాలయం మెయిన్ రోడ్డు ముందు అనుమతులు లేకుండా రేకుల షెడ్లు వేసి కమర్షియల్ పర్పస్ లో ఉపయోగించేందుకు సిద్ధం చేస్తున్నారు".అనుమతులు రాకముందే నిర్మాణాలు చేసి ప్రారంభోత్సవానికి దాదాపు పూర్తి చేశారు.గత 6 నెలలుగా పనులు సాగుతున్నాయి.అయిన ఇప్పటి వరకు అనుమతులు తీసుకోకపోవడం విడ్డురం.అధికారులు సైతం వారికి అండగా నిలుస్తున్నట్లు బయట పుకార్లు వస్తున్నాయి.అధికార పార్టీ నాయకుల అండతో ఈ నిర్మాణం సాగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.గతంలో మున్సిపల్ పరిధిలోని ఎంఐజీ కాలనిలో ఒక సామాన్య వ్యక్తి ఇల్లు ఉన్న కాంపౌండ్ వాల్ గోడ రెండు ఇంచులు ముందుకు వచ్చిందని కూల్చేశారు.కానీ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తుంటే అధికారులకు కన్పించవా అంటూ స్థానికులు మండిపడుతున్నారు.అలాగే మరి కొందరు సెట్ బ్యాక్ వదలకుండా నిర్మాణాలు సాగిస్తున్నారు.చిన్న నిర్మాణాలకు అనుమతులు తీసుకుని పెద్ద నిర్మాణాలు చేసిన సంఘటనలు ఉన్నాయి.ఎవరైనా పిర్యాదు చేస్తే మున్సిపల్ శాఖ అధికారులు ఒకటి లేదా రెండు నోటీసులు ఇచ్చి ఏలాంటి చర్యలు తీసుకోకుండా అంత సైలెంట్ అయ్యిపోవడము ఆనవాయితీగా మారిందని పట్టణ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. అక్రమంగా నిర్మించిన,అనుమతులు లేకుండా నిర్మించిన వాటిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.కలెక్టర్ కార్యాలయం ముందు అనుమతులు లేకుండా వేసిన షెడ్ల నిర్మాణం పై మున్సిపల్ కమిషనర్ జకీర్ అహ్మద్ ను వివరణ కోరగా ...అనుమతులు లేకుండా నిర్మిస్తే శాఖ పరమైన చర్యలుతీసుకుంటామని,మున్సిపల్ నుంచి అనుమతులు పొందిన తరువాత నిర్మాణాలు చేపట్టాలని వివరణ ఇచ్చారు.

# జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ

నగరంలో పలు చోట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ నేతలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కాంగ్రెస్ భవన్ లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరించారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు చోట్ల జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. కాంగ్రెస్ భవన్,రైల్వే స్టేషన్ వద్ద రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, గాంధీ చౌక్ నెహ్రూ పార్క్ వద్ద నూడ చైర్మన్ కేశ వేణు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాతంత్య పోరాటం అవుసులు బాసిన అమరవీరులందరికీ నివాళులు అర్పించారు.దేశ స్వాతంత్ర్యం లో తమ ప్రాణాలు అర్పించి మనకు స్వచను అందించిన అమరవీరుల ఆలోచనలు,ఆశయాలను అందరూ ముందుకు తీసు%ా

# నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. క్లబ్ ఆవరణలో అధ్యక్షులు రామకృష్ణ జాతీయ జండా ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల జర్నలిస్టు క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్, షటిల్, చెస్, క్యారం పోటీల్లో క్రీడా స్ఫూర్తిని చాటిన జర్నలిస్టులకు ఐశ్వర్యం హెూమ్స్, బిల్డర్స్ సంస్థ నిర్వాహకులు మధు సహకారంతో అందించిన బహుమతులను క్రీడాకారులకు అందజేశారు. నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడులకు లోనవుతున్న జర్నలిస్టులు ఆటల పోటీలతో ఒత్తిడులు దూరమవుతారని, ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటారని మధు అన్నారు. జర్నలిస్టుల కార్యక్రమాలకు ఎల్లప్పుడు సహకరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# స్వదేశీ జాగరణ మంచ్ కరపత్రం విడుదల చేసిన మాజీ మంత్రి డాక్టర్ ఏ.చంద్రశేఖర్




**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా కేంద్రంలో గల భృంగీ విద్యాసంస్థలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో స్వదేశీ జాగరణ మంచ్ స్వదేశీ-విదేశీ ఉత్పత్తుల జాబితా కరపత్రంను మాజీ మంత్రి డా.ఏ.చంద్రశేఖర్ శుక్రవారం విడుదల చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ, మన దేశ ఆర్థిక అభివృద్ధి కొరకు మనం అందరం స్వదేశీ ఉత్పత్తులు వాడాలని,స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలని,ఇది ప్రతి భారతీయుని కర్తవ్యం అని పిలుపునిచ్చారు.స్వదేశీ ఉద్యమం ఒక మంచి కార్యక్రమనీ,దీనిని మనం అందరం ముందుకు తీసుకు వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కన్వీనర్ మహేందర్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ కుమార స్వామి,భృంగీ కళాశాల డైరెక్టర్ శివప్రసాద్,పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి,స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా ,కో కన్వీనర్ వె%ా

# ముక్కునూరు ప్రభుత్వ పాఠశాలకు రోటరీ క్లబ్ సంస్థ విరాళం



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రోటరీ క్లబ్ సంస్థ ద్వారా ముక్కునూరు కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పదివేల రూపాయలు, కంప్యూటర్ సిస్టమ్ కూడావిరాళంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, గ్రామస్తులు సత్యనారాయణ రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిల బృందము, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సంస్థ వారికి పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్, మారుమూల గ్రామంలో సాగుతున్న బీద విద్యార్థులకు సహాయం అందిస్తున్న రోటరీ క్లబ్ సమస్త వారికి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# ఆలయం లో హుండీ చోరీ... నగదు దోచుకెళ్లిన దుండగులు



**అక్షర విజేత, మామడ:మండలంలోని పొన్కల్ గ్రామ :** శివారు లోని శుక్రవారం దేవుడి ఆలయంలో గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. శుక్రవారం ఉదయం ఆలయ కమిటీ సభ్యులు వెళ్లి చూడగా హుండి తాళం పగలగొట్టి నగదును ఎత్తుకెళ్లినట్లు ఆలయ కమిటీ చైర్మన్ జంగిలి శ్రీనివాస్ పేర్కొన్నారు .ఈ ఆలయంలో చోరీ జరగడం ఇది రెండవసారి అటవీ ప్రాంత సమీపంలో ఆలయం ఉండడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నందున సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు సుమన్ కుమార్




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని, టీఎన్జీవో జిల్లా కార్యాలయం ఆవరణలో ఎంప్లాయిస్ జెఎసి జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధికారులకు, ఉద్యోగులకు జిల్లా ప్రజలందరికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకొని, ఉద్యోగులందరూ క్రమశిక్షణతో ఉద్యోగ విధులు నిర్వర్తించి, ప్రభుత్వ పథకాలు ప్రజల చెంతకు చేరవేయుటలో ప్రముఖ పాత్ర వహిస్తూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని ఆకాంక్షించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి, నేడు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అందజేసే ఉత్తమ ఉద్యోగి అవార్డులు అందుకోబోతున్న అధికారులకు, ఉద్యోగ మిత్రులకు %ా

# గంగర మందలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** గంగర మంద లో ప్రాథమికోన్నత పాఠశాల స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హాళావత్. కేశవ్ పాఠశాల విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులను ప్రదానం చేశారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు విద్యార్థుల క్రీడలను ప్రోత్సహించి వారికి బహుమతులను కూడా ప్రధానం చేశారు. దీనితోపాటు గతంలో గంగర మంద పాఠశాలలో ఏడవ తరగతి వరకు చదివి ఐఐఐటిలో సీటు సాధించి పాఠశాల, గ్రామం పేరు నిలబెట్టినందుకు విద్యార్థిని గంగోని శ్రేయకు నగదు బహుమతితో పాటు అందరి సమక్షంలో సన్మానిస్తూ ప్రోత్సహించడం జరిగింది. భవిష్యత్తులో మంచి చదువులు చదివిన విద్యార్థులకు కూడా ప్రోత్సాహకాలు గ్రామ అభివృద్ధి కమిటీ నుండి ఇస్తామని తీర్మానం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వీ.డి.సి సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే

నేడు స్వాతంత్ర భారత్ నుండి సమృద్ధి భారత్ గా అభివృద్ధి

శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ జాతీయ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా నేడు మనం స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నామ అన్నారు. గుండె నిండా దేశభక్తి కలిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ లాంటి యువత దేశానికి కావాలన్నారు. విద్యార్థి దశనుండే పిల్లల్లో దేశభక్తి, మహనీయుల స్ఫూర్తిని నింపాలన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తు కేంద్ర ప్రభుత్వ పథకాలను అట్టడుగు స్థాయి ప్రజలకు చేరవేస్తూ కూడు,గూడు, గుడ్డ అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్%ా

# మహనీయుల త్యాగాలు చిరస్మరణీయం కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్









**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** స్వాతంత్రంతో దేశానిలో స్వేచ్ఛ లభించ్చిందని కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ స్పష్టం చేశారు. బోయినిపల్లిలో పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జండాను ఎగరవేశారు. మహనీయులు చేసిన త్యాగాన్ని మరువద్దని సూచించారు. అనంతరం దేశం స్వతంత్రం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల చిత్ర పాటలకు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ వేడుకల్లో స్థానిక కాలనీ వాసులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# కంటోన్మెంట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు౹ జంపన ప్రతాప్ పాల్గొని జెండావందనం










**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో పలుప్రాంతాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నేత మాజీ బోర్డ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్ ఈ వేడుకల కు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జండాను ఎగరవేశారు. మహానుభావులు చేసి త్యాగంతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందని ఆయన గుర్తు చేశారు. వారి కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. స్థానిక నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జండా వందనం లో పాల్గొన్నారు. ఈ సందర్బంగ్ మహనీయుల చిత్ర పాటలకు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు.. అలాగే జంపన ప్రతాప్ పుట్టిన రోజు సందర్బంగా ఆయన అభిమానులు, స్థానిక కార్యకర్తలు అయనను శాలువాతో సత్కరించారు..

# బీజేపీ నేత తిరుపతి యాదవ్ చేతుల మీదుగా స్వాతంత్ర్య దినోత్సవ జెండావందనం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** మహనీయుల త్యాగాలతోనే దేశానికి స్వాతంత్రం వచ్చిందని బీజేపీ నేత తిరుపతి యాదవ్ తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని జాతీయ జండాను ఎగరవేశారు. ఈ సందర్బంగా మహనీయుల చిత్ర పాటలకు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. మోడీ పాలనలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంరని అందులో భాగంగా అంత్యోదయ కార్యక్రమాన్ని చేపట్టారని వెల్లారించారు.ఈ వేడుకల్లో బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు తమ బాధ్యతను మరువద్దు

నాటి మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమాభివృద్ధి యూనియన్ బాధ్యత

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి

ప్రెస్ క్లబ్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు









**అక్షర విజేత ఖమ్మం:-** సమాజం పట్ల జర్నలిస్టులు తమ బాధ్యతను మరువవద్దని, దేశ స్వాతంత్ర్యం కోసం నాడు మహనీయుల పోరాటం, ప్రాణ త్యాగాల ఫలితమే నేడు స్వేచ్ఛగా, ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకుంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి లు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండానుఆవిష్కరించారు. జై జవాన్, జై కిసాన్, 'బోలో స్వాతంత్ర్య భారత్ కి జే' నినాదాలతో జర్నలిస్టులు 'జన గణ మన' గీతం ఆలపించి స్వాతంత్రం కోసం పోరాడి అమరులైన మహనీయులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నెబోయిన సాంబశివరావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, గడ్డికొప్పుల ప్రశాంత్ రెడ్డి, టివిఎస్ చక్రవర్తి, మందుల ఉపేందర్, దుంపల భాస్కర్, ఆడెపు ఉపేందర్, కలువకొలను హరీష్ రాజు, మీడియా ఇంచార్జి పేరబోయిన తిరుపతిరావు లు మాట్లాడుతూ.. జర్నలిస్టుల ప్రధానమైన ఇండ్ల స్థలాల సమస్యతో పాటు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఐకమత్యం, పటిష్టమైన ప్రణాళికతో పోరాడి సాధించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, కోశాధికారి బిక్కి గోపి, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, నాయకులు సరస్వతీభట్ల సీతారామయ్య, కాపాటి నరేందర్, కొనుగంటి గోవింద్, మందా మోహన్, వల్లూరి సంతోష్ కుమార్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయికుమార్, తళారి సాయికార్తిక్, దూసరి కళ్యాణ్, దండాల ప్రభాకర్ రెడ్డి, నల్లమోతు శ్రీనివాస్, పులి శ్రీనివాసరావు, ధర్మసోత్ రామకృష్ణ, కూరపాటి నరేష్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, వల్లోజు రమేష్ కుమార్, శీలం వెంకటేశ్వరరెడ్డి, బొల్లెపోగు అప్పారావు, రేపాక యాదగిరి, అమరబోయిన ఉపేందర్, గుర్రం మనోజ్, ఎబి న్యూస్ శ్రీను, జెట్టి రోజా తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని మరవద్దు

ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం.మహేందర్ రెడ్డి.

స్ఫూర్తి యూత్ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ.






**అక్షర విజేత ఇబ్రహీంపట్నం :-** ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాట స్ఫూర్తిని మరవద్దని ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని ఎస్.బి.ఐ బ్యాంకు ఎదురుగా స్ఫూర్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి జెండా ఆవిష్కరించి, మాట్లాడుతూ ఎందరో మహానుభావులు యోధుల పోరాటంతో మనకు స్వాతంత్రం లభించిందని, 79 ఏండ్ల స్వతంత్ర భారతంలో దేశం ఇతర దేశాలతో పోటీపడుతూ అభివృద్ధిలో అగ్రగామిగా ఉంటూ ప్రపంచంలోనే భారతదేశనికి ఒక గుర్తింపు ఉందన్నారు. ముఖ్యంగా నేటి యువత పాశ్చాత్తా సంస్కృతి మాయలో పడి మన కట్టుబాట్లు ఆచార వ్యవహారాలను పక్కన పెట్టడం దురదృష్టకరమని, పశ్చాత సంస్కృతికి దూరంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు వాట్సప్ తక్కువగా ఉపయోగించాలని, తెలియని నంబర్లతో ఫోన్లో డబ్బులు వస్తాయంటే నమ్మడం, తెలియని లింకులని క్లిక్ చేయడంతో సైబర్ నేరగాళ్లు మన ఖాతాలను లూటి చేస్తున్నారని, ప్రజలు వీటికి దూరంగా ఉంటూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గత 20 ఏండ్లుగా జెండా పండుగ రోజు జాతీయ పతాకం ఎగరవేయడమే గాక, ప్రతి ఒక్కరికి జాతీయత దేశభక్తి గూర్చి వివరిస్తూ, జాతీయ పతాకాలు పంపిణీ చేస్తున్న స్ఫూర్తి యూత్ సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్లు రామకృష్ణ, నాగరాజు,చందర్ సింగ్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ టీయుడబ్ల్యూజే హెజ్ 143 అధ్యక్షులు,యూత్ వ్యవస్థాపకులు సూరమోని సత్యనారాయణ, యూత్ ఇంచార్జి సురమోని బాబు సాగర్ స్ఫూర్తి సీనియర్ నాయకులు దానం సాయికుమార్, బుద్ధి దీపక్ కుమార్, గడ్డమీది శివ గౌడ్, మారమోని రామకృష్ణ యాదవ్, గౌట్టం మధుకర్,వెంకటేష్ సీనియర్ జర్నలిస్టులు పంది వెంకటేష్, సందీప్, హనుమంతు సుదర్శన్, బస్వాపురం దశరథ నాయకులు ముత్యాల మహేందర్, రాజేందర్, లతీఫ్ ముదిగొండ అజయ్, సోప్పరి లక్ష్మణ్, టీ.కృష్ణ, పడగాల దశరథ, మడుపు గోపాల్, బస్వపురం అశోక్, వీరచారి, బస్వాపురం కృష్ణ, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు








త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్

ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ ఎస్.నిరంజన్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఛైర్మన్, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, డెయిరీ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, మత్స్య శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను, వివిధ శాఖల శకటాల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం వివిధ పథకాల కింద మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. కంజర రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, విశ్వ వికాస్ హైస్కూల్, నవీపేట్ బాలికల జెడ్పీ హైస్కూల్ విద్యార్థినులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. జిల్లా కేంద్రంలోని స్నేహా సొసైటీ రూరల్ రికన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థకు చెందిన దివ్యాంగులైన చిన్నారులు దేశభక్తి గేయాలపై ప్రదర్శించిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, పంద్రాగస్టు వేడుక శోభను మరింతగా పెంపొందింపజేసింది. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి అయిన బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు ధన్ పాల్ సూర్యనారాయణ, ఆర్.భూపతి రెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, రాష్ట్ర సహకార సంఘాల యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

జెండా ఆవిష్కరించిన ఐక్యత ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన చిన్నారావు





**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల కేంద్రంలో ఐక్యత ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కూన చిన్నారావు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని నేటితరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని.ఆనాటి పోరాట యోధుల త్యాగ ఫలితంతో మనం స్వేఛను అనుభవిస్తున్నామనిఅన్నారు.నేటి తరానికి వారిత్యాగాలను వివరించాలన్నారు. స్వాతంత్ర్య పోరాట యోధుల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో అందరూభాగస్వామ్యులు కావాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ప్రెస్ క్లబ్ కార్యదర్శి పామర్తి మధు. కోశాధికారి చిన్నంశెట్టి వెంకట నాగబాబు. ఉపాధ్యక్షులు కే ఉదయ్ కుమార్. దాది చంటి. సహాయ కార్యదర్శులు మడకం వెంకన్న బాబు. మద్దు రవికుమార్. కార్యవర్గ సభ్యులు. తలగాని మధు ప్రశాంత్. నార్లపాటి సోమేష్. గోళ్ళ నవీన్ కుమార్. తోకల రాంబాబు.అల్లాడి మదన్ మోహన్. దొంగ వెంకట్. తొర్లపాటి సాంబశివరావు ఆకుల శ్రీను. తదితరులు పాల్గొన్నారు,

## క్యాంప్ ఆఫీస్, జెడ్పి కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పాలనాధికారి టి.వినయ్ కృష్ణారెడ్డి తన క్యాంప్ ఆఫీస్ తో పాటు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పి స్పెషల్ ఆఫీసర్ హోదాలో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, టీజీఓ సంఘం జిల్లా అధ్యక్షుడు కిషన్, కార్యదర్శి అమృత్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో 79వ స్వతంత్రదినోత్సవం వేడుకలు

జాతీయ జెండాను ఎగురవేసిన సిపి పి.సాయి చైతన్య







**అక్షర విజత, నిజామాబాద్ ప్రతినిధి :** 79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా డి.ఐ.జి క్యాంప్ కార్యాలయంలో ( సి.పి క్యాంప్ కార్యాలయం) పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీసు అధికారులు ఘనంగా పతాకావిష్కరణ గావించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు డి.సి.పి (అడ్మిన్) జ.బస్వారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లో అదనపు డి.సి.పి (ఎ.ఆర్)కె. రామచందర్ రావ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అలాగే నగరంలోని ఆయా పోలీస్ స్టేషన్లలో పోలీసు అధికారులు జెండాను ఆవిష్కరించారు.

## కంటోన్మెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పలు చోట్ల హాజరైన ఎమ్మెల్యే శ్రీగణేష్







**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కంటోన్మెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే శ్రీ గణేష్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ పరిధిలోని వడ్డెర బస్తీ, రెజిమెంటల్ బజార్ , రసూల్ పుర వార్డు 2 పరిధిలోని కంగల్ చౌరస్తా, నారాయణ జోపిడి డబుల్ బెడ్ రూం ప్రాంగణం, అన్న నగర్ ఆటో స్టాండ్, వార్డు 3 అన్న నగర్ చౌరస్తా, బోయిన్ పల్లి వార్డు 1 మరియు 6 పరిధిలోని వాయు నగర్, సెవెన్ టెంపుల్స్, బోయిన్ పల్లి చౌరస్తా, ముదిరాజ్ సంఘ భవనం, వార్డు 5 పరిధిలోని బ్రూక్ బాండ్ కాలనీ, వార్డు 7 వనిత ఎన్క్లేవ్, బొల్లారం వార్డు 8 సాధన మందిర్ చౌరస్తా లలో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని, వారి త్యాగాలను భవిష్యత్తు తరాలు కూడా గుర్తు పెట్టుకుని భావిభారత నిర్మాణంలో పాలు పంచుకోవాలని,దేశ సమగ్రతకు పాటు పడాలని చెప్పారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు జంపన ప్రతాప్, బ్రిక్స్ సీనియర్ నాయకులు ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.


## నేటి యువతరం దేశ అభివృద్ధికి ఆదర్శంగా నిలబడాలి ఎమ్మెల్యే జారే


79వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే జారే అది నారాయణ ఆవిష్కరించి, స్వాతంత్ర్య సంగ్రామ వీరులను స్మరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల త్యాగాల వల్లే మనకు ఈ రోజు స్వేచ్ఛ లభించిందని, ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.అభివృద్ధి, ఐక్యత, సామాజిక సమానత్వం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు జూపల్లి రమేష్.మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు.సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ.కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు.సుంకవల్లి వీరభద్రం.జూపల్లి ప్రమోద్. నంద్రు రమేష్.కోలా లక్ష్మీనారాయణ.వెలుపుల సత్యనారాయణ.వేముల భారతి.ప్రతాప్.గుండెపునేని ఉపేంద్ర.అల్లాడి రామారావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సేవలు అమూల్యం బీజేపీ నేత తిరుపతి యాదవ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సమాజంలో ప్రతి విషయాన్ని వెలుగులోకి తీసుకువచ్చేది జర్నలిస్టులు అని బీజేపీ నేత తిరుపతి యాదవ్ స్పష్టం చేశారు. స్థానిక ఈటీవీ రిపోర్టర్ వంశీ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రిపోర్టర్లు శ్రీకాంత్, వాసు, కిరణ్,మధు,సంతోష్ మహేందర్, స్థానికులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు..

## స్వాతంత్ర వీరుల త్యాగాలు చిరస్మరణీయం పాండు యాదవ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** బ్రిటిష్ సంకెళ్లను చేధించి,దేశానికి స్వేచ్ఛా వాయువులు అందించిన మహనీయల త్యాగాలు మరువద్దని బీ ఆర్ ఎస్ నేత పాండు యాదవ్ తెలిపారు. బోయినిపల్లి సెంటర్ పోయింట్, నందమూరి నగర్ లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అధితిగా పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పిల్లలకు స్వీట్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమం లో స్థానిక బస్తి వాసులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..

## క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు, మహిళలకు అధికారులు, అనధికారులకు ఎమ్మెల్యే స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ సారధ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహాసంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి కొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో రైతులకు రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, వంటి పథకాలను అమలు చేశామని తెలిపారు. నియోజకవర్గం మహిళల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి గృహ జ్యోతి, చేయూత పథకం, ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత 200 యూనిట్ల కరెంటు వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో ఎక్కువ సంఖ్యలో లబ్ధిదారులు ఉన్నారని అన్నారు. ఇప్పటివరకు రూరల్ నియోజవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులు చాలా సంతోషంగా ఉన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం 40 లక్షల నిరుపేదలకు ఉచిత రేషన్ కార్డులను పంపిణీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురేసిన అధ్యక్షుడు జీవన్ రెడ్డి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పరాయిపాలకుల చెర వీడి దేశం స్వేచ్ఛా వాయువులు పేల్చేందుకు ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన జిల్లాకు చెందిన పలువురు స్వాతంత్ర సమరయోధుల త్యాగ నిరతిని జీవన్ రెడ్డి కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ దాదన్నగారి విఠల్ రావు, మాజీ జడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, మెట్టు సంతోష్, ప్రభాకర్, వైశాలిని రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, పూజ నరేందర్, అభిలాష్, తెలంగాణ శంకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జీవన్ రెడ్డి బీఆర్ఎస్ నేత బాజిరెడ్డి గోవర్ధన్ నివాసానికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు జీవన్ రెడ్డి 79వ స్వాతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలావుండగా అనారోగ్యంతో బాధపడుతూ నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గొట్టుముక్కల గంగాధర్ ను జీవన్ రెడ్డి పరామర్శించా రు. ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్.కాలేజీలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకాన్ని.ఆవిష్కరించి, స్వాతంత్ర్య సంగ్రామ వీరులను స్మరించారు. ప్రిన్సిపాల్ మేడం సంగీత ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహానుభావుల త్యాగాల వల్లే మనకు ఈ రోజు స్వేచ్ఛ లభించిందని, ఈ స్వేచ్ఛను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.అభివృద్ధి, ఐక్యత.సామాజిక సమానత్వం కోసం ప్రతి పౌరుడు ప్రతి విద్యార్థి.కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు.సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## నిర్మల హృదయ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్ష విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నగరంలోని సుభాష్ నగర్ నిర్మల హృదయ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జండాను గైనకాలజిస్టు డా.అరుణా,నిర్మల హృదయ పాఠశాల కరస్పాండెంట్ డా.యు.నిర్మలలు ఆవిష్కరించారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు డా.అరుణా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యమ యోధుడు జడల వెంకటేశ్వర్లు మృతి పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి



**అక్షర విజేత కారేపల్లి :** ఖమ్మం జిల్లా వైరా అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కారేపల్లి మండల నివాసి జడల వెంకటేశ్వర్లు అకాల మరణం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొద్ది రోజుల క్రితం ఖమ్మం కార్పొరేషన్ లో ఉద్యమకారులతో కలిసి దోకుపర్తి సుబ్బారావు ఇంటి వద్ద కలసినప్పుడు ఎంతో ఉత్సాహంగా మాట్లాడిన జడల వెంకటేశ్వర్లు ఇప్పుడు మన మధ్య లేరు అనే విషయం నమ్మలేకపోతున్నా అని నామ భావోద్వేగానికి లోనయ్యారు. ఆయనతో తనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం, కారేపల్లి మండల అభివృద్ధికి చేసిన కృషి ఎప్పటికీ స్మరణీయమని కొనియాడారు. తాను పదిహేను, పదిహేడవ లోక్‌సభల్లో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఎప్పుడైనా మండల సమస్యలు వచ్చినప్పుడు తనతో చర్చించి, పరిష్కారానికి కృషి చేసేవారని గుర్తుచేశారు.జడల వెంకటేశ్వర్లు మరణం బీఆర్ఎస్ పార్టీకి, అలాగే వైరా నియోజకవర్గానికి తీరని లోటు అని నామ అన్నారు. వారం రోజుల వ్యవధిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు ఉద్యమకారులు అకాల మరణం చెందడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.జడల కుటుంబ సభ్యులకు ధైర్యం ప్రసాదించాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ, నామ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఆర్మీ జవాన్ ను సన్మానించిన ఏమాజి




**అక్షర విజేత బెల్లంపల్లి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం స్థానిక వనవాసి కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాంజీ గోండు ఆవాసంలో విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఇటీవల ప్రధానోపాధ్యాయురాలిగా విధులు నిర్వహించి రిటైర్డ్ అయిన సువర్ణను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆర్మీ జవాన్ ను సన్మానించిన ఏమాజి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రంలోని చైనా బార్డర్ లో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహిస్తున్న బి.పృథ్వీరాజ్, ఆయన సతీమణిను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి మాట్లాడుతూ ఆయన దేశం కోసం చేస్తున్న త్యాగాలను కొనియాడారు. తన కుటుంబ సభ్యులను వదిలి తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా రక్తం గడ్డ కట్టే చలిలో సైతం విధులు నిర్వహిస్తూ దేశాన్ని కాపాడుతూ మనల్ని రక్షించడం చాలా గొప్ప విషయం అన్నారు. అనేక మంది త్యాగ ధనుల వల్ల వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ జవాన్లకు రుణపడి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ రాజులాల్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రావణ్, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు శీతల్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద శంకరంపేట టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జన్మదిన వేడుక



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** నారాయణఖేడ్ నియోజికవర్గం పెద్ద శంకరంపేట్ టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గారి జన్మదిన సందర్భంగా మండల్ కాంగ్రెస్ నాయకులు కేక్ కాట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లోశంకరంపేట పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, ఆత్మకమిటీ మాజీ డైరెక్టర్ తోట సత్యం,మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జహంగీర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తోట రాంచందర్, చిలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్ విఠల్ రెడ్డి,,హరికిషన్, బిమ్లనాయక్ తదితరులు కలరు.

## మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత ఖమ్మం:-** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ పాల్గొనిన డాక్టర్ తుమ్మల యుగేందర్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి పూనుకొల్లు నీరజ , కార్పొరేటర్లు మరియు నాయకులు పాల్గొన్నా రు.

## అమర వీరుల త్యాగఫలం స్వాతంత్ర్యం

### శ్రీవాణి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

### ఆకట్టుకున్న సాంస్కృతి కార్యక్రమాలు.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఆత్మకూరు పట్టణంలోని శ్రీవాణి హై స్కూల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ లతా. గంగాధర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ అభిలాష మహనీయుల చిత్రపటాలకు పూలమాలవేసి వందనం సమర్పించి, జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.తదనంతరం విద్యార్థులకు సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా ఉపన్యాస, నృత్య ప్రదర్శన, దేశభక్తి గీతాలు నిర్వహించారు.మరియు చిన్నారి విద్యార్థులకు మహనీయుల వేషధారణలు వేయించారు. అలాగే పాఠశాలలోని స్కౌట్స్ మరియు గైడ్స్ విద్యార్థుల చేత పరేడ్ చేయించి స్వాతంత్ర్య సమరయోధులకు వందనం సమర్పించారు.అలాగే యూనిట్ టెస్ట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ప్రయత్నం చేసిన మహనీయులు ఎందరో ఉన్నారు. ఆ త్యాగధనులను స్మరించుకుంటూ,వారందరికీ జోహార్లు తెలియజేద్దాం.భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ భారతీయులను బానిసలుగా చూశారు. అలాంటి బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం ఈ మన స్వాతంత్ర్య దినోత్సవం.మన పాఠశాలలో గత సంవత్సరంలో ఉత్తమ మార్కులు వచ్చాయని ఇప్పుడు కూడా మీరంతా మంచి మార్కులు వచ్చేలా విద్యార్థులు చదవాలని,ప్రయత్నం చేయాలని వారు తెలియజేశారు.స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం,అమర వీరుల త్యాగఫలం ఈ స్వాతంత్ర్యం అని తెలియజేస్తూ అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.




**అక్షర విజేత ఖమ్మం:-** 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని టీజీవో భవనం నందు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరణ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు వారు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల ఫలితం మనకు స్వతంత్రం సిద్ధించింది వారి త్యాగాలను వారి ఆలోచనలను వారి విధానాలను మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా పురోగతి సాధించాలంటే అధికారుల మైనమనం ,ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి జిల్లా మహిళా విభాగ కార్యదర్శి పి సుధారాణి జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ టి జీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ వెటర్నరీ అసిస్టెంట్ సివిల్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మన్యం రమేష్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరీష్ తెలంగాణ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్- 475 అసోసియేట్ అధ్యక్షులు ఇంజమ్ కృష్ణార్జునరావు జిల్లా కార్యవర్గ సభ్యులు పుష్పరాజ్ జిల్లా ఖజానా కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ వెంటపల్లి సత్యనారాయణ కారేపల్లి జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ మండల వ్యాప్తంగా స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని పలు ప్రభుత్వ ,గ్రామపంచాయతీ కార్యాలయాలు ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలు, కాంగ్రెస్ , బిఆర్ఎస్ , బిజెపి పార్టీ, కార్యాలయంలో, 79,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గాంధీ చిత్రపటాలకు పూల మాల వేసి అధికారులు నాయకులు స్కూల్ టీచర్లు జాతీయ జెండాను ఎగరవేశారు, స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలితమే నేడు స్వతంత్ర దినోత్సవ వేడుకలని అధికారులు నాయకులు పేర్కొన్నారు, పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషాధారణలో, దేశభక్తి గీతాలకు, నృత్య ప్రదర్శన చేశారు.

## నలంద గ్రామర్ హైస్కూల్ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన భేష్

### ఎం.జె.ఎఫ్ డిస్టిక్ ఛైర్ పర్సన్ కోట్ల రామ్మోహన్ లయన్.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** నలంద గ్రామర్ హైస్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల ప్రదర్శన అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని బొంగులూరు గేట్ వంద గల నలంద గ్రామర్ హై స్కూల్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎం.జె.ఎఫ్ డిస్టిక్ ఛైర్ పర్సన్ కోట్ల రామ్మోహన్ లయన్, ప్రిన్సిపాల్ బెల్లీ వెంకటేశం, ఉపాధ్యాయులు, తలీదండ్రులు సమక్షంలో జాతీయ జండా ఎగురవేసి స్వాతంత్ర వేడుకలు ప్రారంభించారు. విద్యార్థులు అనేక రకాల సంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. గత సంవత్సరం పదవ తరగతిలో ప్రతిభ కనపరచిన విద్యార్ధిలను పాఠశాలలో యాజమాన్యం సన్మానించింది. లయన్ రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని ఆకర్షించే విధంగా ఉన్నాయని ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా కొనియాడారు.

## తెలంగాణ భవన్ నందు ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం:-** పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు, జిల్లా ప్రజలకు పార్టీ నాయకులకు, కార్యకర్తలకు 79వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను నిత్యం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. స్వాతంత్ర ఉద్యమ పోరాట స్ఫూర్తిగా బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ తెలంగాణ ఉద్యమ పోరాటాన్ని కొనసాగించి స్వరాష్ట్రాన్ని సాధించారని, కెసిఆర్ తెలంగాణ ఉద్యమ పోరాటానికి స్వాతంత్ర సమరయోధుల త్యాగాలే స్ఫూర్తిదాయకమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రూరల్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, రఘునాథపాలెం మండల పార్టీ అధ్యక్షుడు వీరు నాయక్, ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, లకావత్ గిరిబాబు, కార్పొరేటర్ లు పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి రామా వీరభద్రం, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, దరిపల్లి వీరబాబు, మందడపు శంకర్రావు, సయ్యద్ బురాన్, షేక్ నాగుల్ మీరా, రాజేష్ మహిళ నాయకురాలు కొల్లు పద్మ, భారతి, వుబ్బలపల్లి నిరోషా, యువజన నాయకులు బలుసు మురళీకృష్ణ, నాయకులు చిత్తారు సింహాద్రి, హెచ్ ప్రసాద్, శంషుద్దీన్, మహమ్మద్ రసూల్, సద్దాం షేక్, చీకటి రాంబాబు, నెమలికొండ కిషోర్, మోసిన్, షారుక్, షకీన, వలి, మాధవి, సుజాత మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన









**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

**16 వేల 153 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**

**ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ.**

**ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు.**

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ సీఎం.**

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందని, స్వాతంత్ర్యం తరువాత పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామని అన్నారు. 70 ఏళ్ళుగా పి.డి.ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తుందని, అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిందని అన్నారు. పేదల ఆత్మగౌరవానికి మరో ప్రతీక రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాలు అందరికీ పంపిణీ చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత కల్పించిందని,ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణ మాఫీ చేసామని అన్నారు. రైతులకు అందించే పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయ లకు పెంచి, వానాకాలం పంటకు ఖమ్మం జిల్లాలో 3,37,898 మంది రైతుల ఖాతాలో 427 కోట్ల 38 లక్షల రూపాయలు రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు. యాసంగి సీజన్ లో 34 వేల 305 మంది రైతుల వద్ద నుండి రూ.545 కోట్ల విలువ గల 23 లక్షల 60 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. మద్దుల పల్లిలో 19 కోట్ల 95 లక్షల రూపాయలు ఖర్చు చేసి నూతన వ్యవసాయ మార్కెట్ ఏర్పాటు చేశామని, ఖమ్మంలో 155 కోట్లతో మోడల్ మిర్చి మార్కెట్ నిర్మిస్తున్నామని అన్నారు. నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రవేశ పెట్టిందని, ఖమ్మం జిల్లాలో 16 వేల 153 మంది లబ్దిదారులకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిందని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం నాలుగు దశలలో గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వం లబ్ధిదారులకు నేరుగా 5 లక్షల రూపాయలు జమ చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు పారదర్శకంగా అందజేస్తున్నామని అన్నారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి తాండవిస్తుందనీ, మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, నేటి వరకు జిల్లా వ్యాప్తంగా మహిళలు 4 కోట్ల 22 లక్షల 98 వేల 507 ఉచిత బస్సు ప్రయాణాలు చేయడం వల్ల 198 కోట్ల 34 లక్షల 49 వేల రూపాయలను ఆదా చేశారని అన్నారు.మహాలక్ష్మి పథకం క్రింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామని, దీని ద్వారా జిల్లాలో 2 లక్షల 29 వేల 34 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద జిల్లాలో 150 కోట్ల రూపాయల సబ్సీడి చెల్లించి 2 లక్షల 48 వేల 995 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేశామని తెలిపారు.అత్యవసర పరిస్థితుల కోసం విద్యుత్ అంబులెన్స్ లను డివిజన్లలోఅందుబాటులో ఉంచామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద ఎర్రుపాలెం మండలం రాజుల పాలెం గ్రామం, కల్లూరు మండలం చిన్న కోరుకొండి గ్రామంలో మహిళా సంఘాల ద్వారా 2 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టాం. బోనకల్ మండలంలోని 22 గ్రామాలను సోలార్ విద్యుత్ సరఫరా చేసి సోలార్ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాస పథకం క్రింద జిల్లాలో రాబోయే 3 సంవత్సరాలలో జిల్లాలోని 11 వేల 785 రైతులకు చెందిన 27 వేల 447 ఎకరాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.నిరుపేదలకు ఆరోగ్య భద్రత కల్పించే రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద 35 వేల 645 మందికి 93 కోట్ల 50 లక్షల 82 వేల 840 రూపాయల వైద్య ఖర్చులను ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రులు, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి సెంటర్ నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామని, బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని, 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నామని, కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోమని, శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.మధిర ప్రాంతంలో ఎర్రుపాలెం, మధిర మండలాల్లో నాగార్జున సాగర్ జోన్ 3 లోని 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ కోసం 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశామని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా 3 లక్షల 28 వేల 853 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పించబడుతుందని అన్నారు.రఘునాథపాలెం మండలంలో మంచు కొండ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి 455 ఎకరాలకు కొత్త ఆయకట్టు, 1957 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ పూర్తి చేసామని, మున్నేరు నది నుండి సీతారామ ఎత్తిపోతల పథకం లింక్ కెనాల్ పనులు 107 కోట్ల 65 లక్షలతో మంజూరు చేసామని, మున్నేరు నది ఇరువైపులా 525 కోట్ల 36 లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టామని డిప్యూటి సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో 9 లక్షల రూపాయలను ఖర్చు చేస్తూ జిల్లాలోని 248 ఉన్నత పాఠశాలల్లో 759 డిజిటల్ తరగతులను ఏర్పాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నా మని, జిల్లాలోని 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2 కోట్ల 96 లక్షల రూపాయలతో మరమ్మత్తు పనులను చేపట్టామని అన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఇప్పటి వరకు మహిళా సంఘాలకు 345 కోట్ల 21 లక్షల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేశామని, వడ్డీ లేని రుణాల పథకం క్రింద జిల్లాలో 19 వేల 27 మహిళా సంఘాలకు 37 కోట్ల 88 లక్షల రూపాయలు విడుదల చేశామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు లోన్ బీమా, ప్రమాద బీమా క్రింద 215 క్లెయిమ్ లకు 2 కోట్ల 26 లక్షలు అందజేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జిల్లాలోని 955 ప్రభుత్వ పాఠశాలల్లో 23 కోట్ల 63 లక్షలు ఖర్చు చేసి 821 అభివృద్ధి పనులను పూర్తి చేశామని అన్నారు.జిల్లాలో ప్రత్యేకంగా మహిళా సంఘాల ద్వారా మహిళా మార్ట్, 64 స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేశామని, ఇసుక రీచ్ ల నిర్వహణను మహిళా సంఘాల సభ్యులకు అప్పగించామని అన్నారు. ఇందిరా మహిళ డైయిరీ క్రింద 20 వేల స్వయం సహాయక సంఘ సభ్యులకు 80 శాతం సబ్సిడీతో 40 వేల గేదెలను మంజూరు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామని, మధిర నియోజకవర్గంలో 5 మండలాల్లో బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు ఏర్పాటు చేశామని అన్నారు. 2025-26 సంవత్సరంలో నూతనంగా 7 గురు ఎస్సి విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద నిధులు మంజూరు చేశామని, 2025-26లో వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇప్పటి వరకు 18 లక్షల 38 వేల మొక్కలు నాటామని అన్నారు. సత్తుపల్లి పట్టణం లోని నీలాద్రి అర్బన్ పార్క్ లో సఫారీ వాహనాలు, పర్యావరణ అవగాహన లైబ్రరీ, బోటింగ్ ఏర్పాటు చేశామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ ను 4 కోట్ల 25 లక్షలతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారురాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి ప్రభుత్వం నూతన టూరిజం పాలసీని ఆవిష్కరించిందని, జిల్లాలో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధి ప్రణాళికలు తయారు చేశామని, ఖమ్మం జిల్లాలో ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, వెలుగు మట్ల అర్బన్ పార్క్ వద్ద 40 ఫీట్ల రోడ్డు, చిన్న పిల్లల ప్లే ఏరియా అభివృద్ధి చేశామని,జమలాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అటవీ పార్క్, కాటేజీ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నా యని తెలిపారు. పాలేరు లేక్ వద్ద బోటింగ్, క్యాంటీన్, పిక్నిక్ స్పాట్, పిల్లలు ఆడుకునేందుకు ప్లే ఏరియా, బర్డ్ వాచింగ్ కు చర్యలు తీసుకున్నామని అన్నారు.అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై ఖమ్మంలోని కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్, హార్వెస్ట్ స్కూల్, న్యూ విజన్ హై స్కూల్, కేజీబీవీ చింతకాని, టేకులపల్లికి చెందిన టీజీఎస్.డబ్ల్యూఆర్ ఎస్ జూనియర్ బాలికల కళాశాల విద్యార్థిని, విద్యార్థులు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ముఖ్య అతిథి డిప్యూటీ సి.ఎం., జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎర్రుపాలెం మండలంలోని వెంకటాపురం వన సంరక్షణ సమితి సభ్యులకు 9 లక్షల 20 వేల విలువ గల ఒక ట్రాక్టర్, 10 లక్షలు విలువ గల ఒక అశోక్ లే ల్యాండ్ దోస్త్ వాహనం డిప్యూటీ సి.ఎం. అందజేశారు.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా వైరా మండలం గండుగులపాడు గ్రామానికి చెందిన (19) మంది హమాలీ లబ్ధిదారులకు ఒక్కొక్కటి 47 వేల విలువ గల (19) మోటర్రైజ్డ్ హమాలీ రిక్షాలు మొత్తం 8.93 లక్షల విలువ గలవి వంద శాతం సబ్సిడీతో డిప్యూటీ సి.ఎం. అందజేశారు. ఉద్యాన, పట్టు పరిశ్రమ, వ్యవసాయ, వైద్య ఆరోగ్య, గ్రామీణాభి వృద్ధి సంస్థ, అటవీ, స్త్రీ శిశు , దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ సంక్షేమం, నగరపాలక సంస్థ ద్వారా మెప్మా ఉత్పత్తులు, నీటి పారుదల, పశు సంవర్ధక శాఖలు, ఆర్టీసీ, హౌసింగ్, చేనేత జౌళి శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను డిప్యూటీ సీఎం పరిశీలించారు. అనంతరం పదవ తరగతి, ఇంటర్ లలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్ సింగ్, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో
# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కళాశాలలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ కృష్ణ మోహన్ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు డిఎంఇ డాక్టర్ శ్రీనివాస్, సూపరిండెంట్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బివి నాగమోహన్ రావు, డాక్టర్ జలగం తిరుపతి రావు, డాక్టర్ కె జె కిషోర్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్, ఎడి మధుసూధన్ సూపరిండెంట్ పెద్దోళ్ల నాగరాజు, సజ్జాయి జ్ఞయ్య, జి. ,ఆకాష్ , ప్రుద్వీ , రంజిత్ , ఫయాజ్ అందరు డాక్టర్లు, యుజి, పిజి విద్యార్థులు, ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన మండల్ కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** పెద్ద శంకరంపేట్ గ్రామంలో రామకృష్ణ గౌడ్ కు యక్సిడెంట్ అయినా విషయం తెలుసుకొని మండల్ కాంగ్రెస్ నాయకులు ఇంటికి వెళ్లి పరమర్శించారు, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడు గా ఉంటుంది అన్ని తెలిపి తొందరగా కోలుకో వాలని పార్టీ కి అన్ని విధాలా సేవలు అందించాలని కోరుకున్నారు, మండల్ నాయకులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధు సుధన్, నారాయణ గౌడ్, రాజేందర్ గౌడ్, పెర్మల్ గౌడ్, రవీందర్ పటేల్, యూత్ అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి, ఉప అధ్యక్షులు జంగిరి, జైపాల్ గౌడ్, కుమార్, మైపాల్ గౌడ్, అడ్వెటట్ రాజేష్, మండల్ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, సుదర్శన్, సాయిలు, రవి, సత్యనారాయణ దొర, వెంకట్ రావు, గోపాల్ రెడ్డి, భాగయ్య, వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# ఏడుపాయల వనదుర్గా ఆలయం- ఘనపురం ప్రాజెక్టులో నీటి ప్రవాహా ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** ఏడుపాయల వనదుర్గాదేవి ఆలయం- ఘనపురం ప్రాజెక్టు లో మంజీర వరద నీటి ప్రవాహా ఉధృతిని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గాదేవి అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను, వనదుర్గా ప్రాజెక్టు ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేయడం వల్ల వరద ప్రవాహ ఉధృతితో ఏడుపాయల అమ్మవారి ఆలయం వద్దకు నీరు అధిక మొత్తంలో చేరిందని, ఆలయం మూసివేయడం జరిగిందన్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రవాహ ఉధృతి బాగా ఉందని ప్రజలను ఎవరిని అటువైపు వెళ్ళనీయకూడదని భద్రతపై దృష్టి సారించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించడం జరిగిందన్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని, ప్రస్తుత వాతావరణం నిర్మానుష్యంగా ఉందని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.

# మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్.కాలేజ్ ను అకస్మికంగా తనకి చేసిన మున్సిపల్ కమిషనర్




**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పట్టణంలో మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను అశ్వారావుపేట మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం వసతి హాస్టల్ పరిశుభ్రత మెనూ ఎలా ఉన్నది మంచిగా పెడుతున్నారా అని విద్యార్థులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కళాశాల సిబ్బందితో మాట్లాడుతూ, విద్యార్థులకు పెట్టే భోజనంలో ఎటువంటి తేడా జరగకూడదు నాణ్యమైన కూరగాయలు నాణ్యమైన సరుకులతో విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలని ఈ విషయంలో ఎటువంటి తేడా జరిగినా కూడా మున్సిపాలిటీ పరిధిలో చట్టపరమైన చర్యలు ఉంటాయని. కళాశాల సిబ్బందికి హాస్టల్ సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సంగీత హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# క్రికెట్ మ్యాచ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**అక్షర విజేత బెల్లంపల్లి :** మురళి క్రికెట్ అకాడమీ బెల్లంపల్లి వారి ఆధ్వర్యంలో ఎం ఎం సి సి క్రికెట్ అకాడమీ వెర్సెస్ కరీంనగర్ డిస్ట్రిక్ట్ క్రికెట్ మ్యాచ్ ఏ ఎం సి గ్రౌండ్ లో బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు నాతరి స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, ప్రతిభే భవిష్యత్తు కు పునాది



**అక్షర విజేత కొణిజర్ల:-** విద్యార్థుల భవిష్యత్తు కు క్రమశిక్షణ, ప్రతిభ దోహదపడతాయనితుమ్మలపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఎస్.అజిత అన్నారు శుక్రవారం నాడు తుమ్మలపల్లి ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పదవతరగతిలో గత సంవత్సరం ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు షీల్డులు బహుకరించారు. తుమ్మలపల్లికి చెందిన అనుమోలు నరసయ్య, రాధమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు అనుమోలు రమేష్ విద్యార్థులకు షీల్డులు బహుమతి గా అందించారు. పాఠశాలలో ప్రతిభ చూపిన భానోతు మనోజ్ కుమార్ (ప్రథమ ), దేరంగుల శ్రీనివాసరావు(ద్వితీయ), దండు ఉదయ్ కిరణ్ (తృతీయ )లకు ప్రధానోపాధ్యాయిని ఎస్. అజిత, అనుమోలు రమేష్ చేతులమీదుగా షీల్డులు అందించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కోరిక మేరకు రెండుర్యాకులనుఅనుమోలురమేష్ పాఠశాల ప్రధానోపాధ్యాయిని రజని కి అందజేశారు. కార్యక్రమంలో కట్లసత్యం, దేరంగులబ్రహ్మం, బొడ్డుపల్లి కోటేశ్వరరావు, అనుమోలునరేష్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండా
# ఎగరవేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలోని దీన్ దయాల్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో, చిన్నారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,విద్యార్థులతో ఆనందంగా మమేకమయ్యారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టి వారిని అభినందించారు.కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ,దీప్లాల్ చౌహాన్, శ్రీను నాయక్, అనిల్ యాదవ్, లావణ్య బీరప్ప, మేకల రవీందర్ రెడ్డి, బొక్కా రాజేందర్ రెడ్డి, రజాక్, సునీత బాలరాజ్, రామన్, నవీన్, భరత్, దయానంద్, గోపి యాదవ్, భూపేష్ గౌడ్, విజయలక్ష్మి, గీత, వెంకటేష్, గిరి, రాజు, అంజయ్య, మాధవి, అండాలు, స్నేహలత, మాధవి, లతా శేఖర్, స్వప్న, మాదరి రమేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు..

# కామేపల్లి మండలం లో

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ॥

జెండా ఎగురవేస్తున్న మేకల మల్లిబాబు యాదవ్.



**అక్షర విజేత కామేపల్లి:**-79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కామేపల్లి మండలం లో ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన వేడుకల లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు తమ ధన, మాన ప్రాణాలను లెక్క చేయకుండా స్వాతంత్ర్య పోరాటం లో అమరవీరుల య్యారని, వారందరి త్యాగ ఫలితం గా ఈ రోజు స్వేచ్ఛ అనుభవిస్తున్నామని తెలిపారు. 200సంవత్సరాలు మన దేశం ను పరిపాలించిన బ్రిటిష్ వారు మన దేశ సంపద ను దోచుకొని, లూటీ చేసి ఏమీ లేకుండా చేసినప్పటికీ, మన దేశాన్ని ముక్కలు చేసినప్పటికీ కేవలం కొద్ది కాలంలోనే మన దేశ నాయకులు, మేధావులు ఈరోజు దేశాన్ని అభివృద్ధి పరచుకోవడంలో ఎంతో గొప్ప ముందడుగు వేశారు. పరిపాలించిన దేశాన్ని అభివృద్ధిలో అధిగమించడం జరిగింది. కానీ దురదృష్టం ఏమంటే మన దేశంలో ఇంకా దారిద్రం పేదరికం నిర్మూలన కాలేదు. మహాత్మా గాంధీభగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు లాంటివారు కోరుకున్నట్టు సమ సమాజ స్థాపన జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, మేకపోతుల మహేష్ పాటిబండ్ల ప్రసాద్ మేకల మల్లికార్జునరావు, భూక్య నాగేంద్రబాబు చల్ల మల్లయ్య, రాయల నాగ శంకర్ పందుల రామ్మూర్తి మోదుగు ఆనందరావు పాటిబండ్ల రమేష్, గుండ్ల ఏసోబు, ఆర్.ఎం.పి సాంబశివరావు, శీలం పుల్లయ్య, నాగండ్ల జగ్గయ్య, గుగులోత్ రవి, పలిమల రాజేష్,గుండ్ల కృష్ణ బత్తుల వీరభద్రం, నీరుడు ఏడుకొండలు, హై స్కూలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు

# 79.వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకన్నా భారతీయ జనతా పార్టీ నాయకులు



**అక్షర విజేత బెల్లంపల్లి :** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి పట్టణంలో పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి పాత బస్టాండ్ ఏరియాలో, రైల్వే స్టేషన్ వద్ద జాతీయ పతాకావిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దార కళ్యాణి మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాలకు ప్రతీక ఈ స్వతంత్రం మన దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన మహనీయులందరిని స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజు దేశం సుభిక్షంగా ఉంది అంటే నరేంద్ర మోడీ పరిపాలన వల్లనే మొన్నటికి మొన్న జరిగిన పహల్గాం లాంటి దాడుల్లో నరేంద్ర మోడీ పరిపాలన వల్లనే వారికి సరైన సమాధానం అందించగలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోడి రమేష్, అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కునిరాజుల అరవింద్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉప్పుల మోహన్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, సీనియర్ నాయకుడు దూది ప్రకాష్, జిదుల రాములు, వేల్పుల రాజయ్య, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గోమాస కమల, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎరుకల నర్సింగ్,ఎర్రోజు శ్రీనివాస్, కోదాటి కళావతి షేక్ గౌస్ బాబా, చింతకింది లావణ్య, పుల్లూరి రాము, పుల్లె ప్రశాంత్, పోతురాజుల శంకర్, రాజేశ్వరి, సోమ టెంక వెంకటేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# మందుల సాయిలు పై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

ఆరోపణలు చేసిన వారిని ఖండించిన ఇబ్రహీంపట్నం పాస్టర్స్ సంఘం నాయకులు.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పాస్టర్స్ క్రైస్తవ సంఘాలకు మద్దతుగా నిలిచిన మందుల సాయిలు పై వచ్చిన ఆరోపణలు ఖచితిని సంఘం తిప్పి కొట్టింది. క్రైస్తవ సంఘాలకు మద్దతుగా నిలిచిన మందుల సాయిలుకు మద్దతుగా పాస్టర్స్ సంఘాలు నిలిచాయి. శుక్రవారం ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని నిర్వహించిన సమావేశంలో ఖచితిని సంఘం చైర్మన్ దినకర్ మాట్లాడుతూ సాయిలు పై ఆరోపణలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రైస్తవ సంఘం కు మద్దతుగా నిలుస్తూ ఎన్నో సేవలు చేస్తున్న మందుల సాయిలు నిజాయితీ గల వ్యక్తి అని, ఆయన ఎంతో సేవ భావంతో అనేక రకాల సమస్యలపై పోరాడి ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని క్రైస్తవులకు సేవలందించారని వారిపై అవాస్తవాలు రాసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంపిఎస్ చైర్మన్ ఎలిషా, ఐఎంపిసి చైర్మన్ కర్ణాకర్, ఎంఎంపిఎఫ్ చైర్మన్ నాను నాయక్, వైఎంపిఎఫ్ చైర్మన్ సంజీవ, ఐసీపీ కార్యదర్శి దేవకుమార్, రమేష్ పాల్, సామేలు, రవి, సదానంద్, ప్రకాష్, గణేష్, శ్రీనివాస్, విక్టర్ సన్మత్ తదితరులు పాల్గొన్నారు.

# 79వ మన దేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి




**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** పెద్ద శంకరంపేట్ మండల కేంద్రంలో జాతీయ జెండా ఆవిష్కరణ బీ ఆర్ ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వచ్చి పతాకావిష్కరణ గావించి.... తదనంతరం మండలంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి... అందరికీ 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని ప్రతి గ్రామంలో, జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ జెండాలు ఎగరాలని. అందుకు ప్రతి కార్యకర్త కష్టపడాలని వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాయమాటలను చెప్పి అధికారం పీఠాన్ని కైవసం చేసుకుని రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి, నేడు కాంగ్రెస్ నాయకులు తయారయ్యారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** తెలంగాణ రైజింగ్ 2047"తో 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువా తో సత్కరించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల యాదయ్య, హాజరయ్యారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే లతో కలిసి తిలకించారు.ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలు అందజేశారు.జిల్లాలోని పెప్పా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన రూ.10.08 కోట్ల చెక్కును అందజేశారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన పదవ తరగతి విద్యార్థులు గోరంట్ల నిఖిల్ కుమార్ (జడ్.పి.హెచ్.ఎస్ తిప్పడం పల్లి), కావలి జానకిరామ్ ( టీజీఎంఎస్ పెబ్బేరు), మద్దెల వైష్ణవి ( జడ్పీహెచ్ఎస్ పెబ్బేరు), తుల్జ నందిని ( కేజీబీవీ చిన్నంబావి)లకు ఒక్కొక్కరికి రూ. పదివేల చెక్కును అందజేశారు. అదేవిధంగా ఇంటర్ సెకండియర్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్. రవి నాయక్ ( టీజీఎంఎస్ పెబ్బేరు ), మధుగారి కళ్యాణి (టీజీఎంఎస్ పెబ్బేరు), కే నరేష్ (టీజీఎంఎస్ ఘనపూర్), వి మౌనిక (టీజీఎంఎస్ ఘనపూర్) లకు ఒక్కొక్కరికి రూ. పదివేల చెక్కును అందజేశారు.

**ముఖ్య అతిథి ప్రసంగం:**

79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో అసువులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, ఇట్టి వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులకు, గౌరవ పార్లమెంట్ సభ్యులకు, గౌరవ శాసన మండలి సభ్యులకు, గౌరవ శాసన సభ్యులకు, గౌరవ కలెక్టర్ గారికి, అదనపు కలెక్టర్లకు, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులకు, వివిధ శాఖల జిల్లా అధికారులకు, విద్యార్థులకు, ప్రింట్ %ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పుర ప్రముఖులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందన్నారు. మహాత్ముడి సారథ్యంలో బయట శత్రువుల్లైన బ్రిటీష్ పై యుద్ధం గెలిచిన మనం.. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారథ్యంలో దేశ అంతర్గత శత్రువులైన పేదరికం, అసమానతలు, అస్పృశ్యత, అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామన్నారు. 1947 ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్యం సాధించిన అనంతరం దేశ ఉజ్వల భవిష్యత్తు, పునర్నిర్మాణానికై పంచవర్ష ప్రణాళికలు రూపొందించి దేశ, రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి అనేక విప్లవాత్మక పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా భారతదేశం ఈనాడు ప్రపంచంలో బలమైన దేశంగా అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన చేరిందని అనటంలో అతిశయోక్తి లేదని చెప్పారు. నిరుపేదలకు ఆకలి తీర్చే వరంగా సన్న బియ్యం పంపిణీ 70 ఏళ్లుగా పీడీఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది. అదే స్ఫూర్తితో ప్రజా ప్రభుత్వం ఉగాది నుంచి "సన్న బియ్యం" పంపిణీని ప్రారంభించింది. 13 వేల కోట్ల రూపాయల వ్యయంతో, 3.10 కోట్ల మందికి సన్నబియ్యం అందిస్తున్నాం. జిల్లాలో కొత్తగా 17వేల 490 రేషన్ కార్డులను జారీ ఈ ఏడాది జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. చేతికో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. జిల్లాలో కొత్తగా 17,490 రేషన్ కార్డులను జారీచేయడం జరిగింది. ప్రస్తుతం ఉన్న కార్డుల్లో కొత్తగా 29,858 మందిని చేర్చడం జరిగింది. ఏప్రిల్ నెల నుండి దొడ్డు బియ్యానికి బదులుగా సన్న రకం బియ్యాన్ని రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యునికి అందచేయడం జరుగుతుంది. జిల్లాలో రైతు రుణమాఫీ పథకంతో 60,545 రైతులకు రుణ విముక్తి గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీ ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసింది. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60వేల 545 మంది రైతులకు 480 కోట్ల 91 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశాం. జూన్ 16న ప్రారంభించిన కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. జిల్లాలో యాసంగి సీజన్ కు 1,75,869 మంది రైతులకు రూ.205.9 కోట్లను వారి ఖాతాలలో జమచేయడం జరిగింది. జిల్లాలో గత ఏడాది 4.99కోట్ల టన్నుల ధాన్యం కొనుగోలు 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. జిల్లాలో గత ఏడాది 388 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 4 కోట్ల 99 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల ...వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్ సంస్థలకు చెల్లిస్తున్నాం. జిల్లాలో వ్యవసాయ ఇతర రంగాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు జిల్లాలో కొత్తగా 29, 33/11 కె వి ఉపకేంద్రాలను రూ.45.43 కోట్ల వ్యయంతో పని ప్రారంభించబడి పూర్తిలో ఉన్నాయి.ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల గృహనిర్మాణ లో రాష్ట్రంలోనే జిల్లా 10వ స్థానంలో తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నాం. జిల్లాలో 6,538 మంది లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఇందులో 52% ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగింది. గ్రౌండింగ్ లో మన జిల్లా రాష్ట్రంలో 10 స్థానంలో ఉండేటట్లు కృషి చేసిన అధికారులను, సిబ్బందిని అభినందిస్తున్నాను.స్థానిక సంస్థల్లో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందన్నారు.సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్ -1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చాం. ఆరోగ్యశ్రీ పెంపుతో ప్రజలకు భరోసా ఆరోగ్య శ్రీ ప్రభుత్వానికి కీలకమైన స్కీం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నేటివరకు 14 వేల 484 మంది లబ్ధిదారులకు 36 కోట్ల 59 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది. వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట ఏ27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ఈ ప్రభుత్వం వైద్యారోగ్య రంగానికి 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. జిల్లాలో ఉన్న 330 పడకల ఆసుపత్రిని 530 పడకల ఆసుపత్రిగా మార్చడం జరిగింది. పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు ముఖ్య మంత్రి జిల్లా పర్యటన సందర్భంగా శంకుస్థాపన చేశారు. జిల్లాలో డయాబెటిస్ వ్యాధిని నియంత్రించేందుకు "మిషన్ మధుమేహ కార్యక్రమం ద్వారా 30 సంవత్సరాలు దాటిన 3 లక్షల 10 వేల మందికి పరీక్షలు నిర్వహించి, 19 వేల 643 మందికి డయాబెటిస్ వ్యాధి ఉన్నట్లుగా గుర్తించాము. అలాగే డయాబెటిస్ రోగులకు అవసరమైన చికిత్స మరియు మందులు సకాలంలో పంపిణీ చేయడం జరుగుతుంది. ఏ మహాలక్ష్మి పథకంతో ఉచిత ప్రయాణం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం... ఈ పథకం కింద అడబిడ్డలకు రూ. 6790 కోట్ల ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల 38లక్షల 68వేల మంది మహిళలు ప్రయాణించి 97కోట్ల 54లక్షల రూపాయల లబ్ధిపొందడం జరిగింది. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా రూ.46,689 కోట్లు సమకూర్చింది. రూ. 500కే వంటగ్యాస్ సరఫరా వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 84వేల 934 మందికి గాను 2లక్షల 34వేల 879 సిలిండర్లను పంపిణీ చేసి రూ.6.56కోట్ల లబ్ధి చేకూర్చడం జరిగింది. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ ద్వారా 2025-26 సంవత్సరానికి గాను ఇప్పటివరకు 62కోట్ల 21లక్షల రుణాలను అందించడం జరిగింది. అలాగే రూ.13.06 కోట్ల వడ్డీ లేని ఋణము మంజూరు చేయడం జరిగింది. జిల్లాలో 10 మండల మహిళా సమాఖ్యలకు ఒక్కొకటి చొప్పున 10 ఆర్టీసీ బస్సులను అందించడం జరిగింది. వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా 69వేల ఆదాయం వస్తుంది. మహిళా సంఘాల ద్వారా 2025-26 సంవత్సరానికి గాను 30వేల 210 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు జతల దుస్తులు కుట్టించడం జరిగింది. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. ఈ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించింది. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడబోం. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుంది తెలంగాణ రైజింగ్ 2047' తో వేగంగా అభివృద్ధి. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్ప దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. ఇది కేవలం ప్రణాళిక కాదు. ప్రపంచ వేదికపై తెలంగాణను సగర్వంగా నిలబెట్టే సంకల్పం. జిల్లాలో పకడ్బందీగా శాంతిభద్రతల పరిరక్షణ జిల్లాలో మెరుగైన శాంతిభద్రతల కల్పనలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేసి జిల్లాలోని అన్ని మండలాలలో కెమెరాలు ద్వారా పర్యవేక్షణ చేసి, నేరాలను నియంత్రించటం జరుగుతున్నది. షీ టీం, భరోసా కేంద్రాల ద్వారా మహిళల రక్షణకు భరోసా కల్పించటం జరుగుతుంది. సైబర్ క్రైమ్ విభాగాన్ని ఏర్పాటు చేసి జిల్లాలో సైబర్ నేరాలను నియంత్రించటం జరుగుతుంది. అలాగే జిల్లా ప్రజలు, యువత సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా పోలీస్ అధికారులు మరియు సిబ్బంది అనేక అవగాహన కార్యక్రమాలు కల్పించటం జరుతుంది. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వాడకంపై జిల్లాలో ప్రత్యేక పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేసి, ప్రత్యేక నార్కోటిక్ డాగ్స్ ద్వారా బస్ స్టాండ్, బస్టాండ్, కళాశాలలు, ఇతర రద్దీ గల ప్రాంతాలలో తనిఖీలు నిర్వహిస్తూ, జిల్లాలో యువతకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతున్నందుకు జిల్లా పోలీస్ శాఖను అభినందిస్తున్నామని తెలియజేస్తూ, ప్రజలందరికీ మరోసారి భారత స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, చిన్నారులు, ప్రజలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# దరిపల్లి లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం







**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ ఎ పాలిటెక్నిక్ ఎ ఎంబీఏ ఎ ఎంటెక్) నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించారు. ఉదయం ప్రాంగణం దేశభక్తి గీతాలతో మారుమోగింది. ప్రధాన అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ జెండా ఆవిష్కరణ చేసి, గౌరవ వందనం స్వీకరించారు. తరువాత తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ %- % "మన దేశ స్వాతంత్ర్యం అనేది మన మహానాయకులు, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన అపార త్యాగాల ఫలితం. వారు తమ ప్రాణాలు అర్పించి సాధించిన ఈ స్వేచ్ఛను మనం కాపాడుకోవడం, మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం మనందరి ప్రధాన కర్తవ్యం. క్రమశిక్షణ, సమయపాలన, సమాజ సేవ వంటి విలువలను ఆచరిస్తూ మనమే భావితరాలకు ఒక సమృద్ధమైన దేశాన్ని అందించగలుగుతాము" అని అన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం కళాశాల ఎన్ సీసీ విద్యార్థులు అద్భుతమైన గౌరవ వందనం ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, కవితలు, నృత్యాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహపరిచారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దేశభక్తి ఉత్సాహాన్ని పంచుకున్నారు. కార్యక్రమం ముగింపులో స్వీట్లు పంచి, అందరికీ శు భాకాంక్షలు తెలిపారు. దరిపల్లి కళాశాల నందు భవిష్యత్తులో వచ్చే ఉద్యోగాలకు అవసరమైన కోర్సులు గుర్తించి వాటిని నూతనంగా పాలిటెక్నిక్ డిప్లమా, బి.టెక్ మరియు ఎంటెక్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ - ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్, నెట్వర్క్ ఫైడ్ కంప్యూటర్ అండ్ బిగ్ డేటా ప్రవేశపెట్టి తద్వారా ఖమ్మం పట్టణ మరియు రూరల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థిని విద్యార్థుల ప్లేస్మెంట్ లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అకాడమిక్స్ లో మెరిట్ ర్యాంకు తెచ్చుకున్న బుర్జాపుడిన్ కు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. అంతేకాకుండా స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు నిర్వహించిన అవుట్ డోర్ గేమ్స్ క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, షార్ట్ పుట్ అండ్ ఇండోర్ గేమ్స్ క్యారమ్స్, క్విజ్ పోటీల్లో ప్రథమ ద్వితీయ స్థానం వచ్చిన వారికి వివిధ విభాగాలలో చేతుల మీదుగా మెమెంటోలు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ శిరీష, వివిధ విభాగాల అధిపతులు శ్రీను, వెంకటాప్పు మానస, ప్రియాంక, పుల్లయ్య, రమ్యశ్రీ, కళాశాల సిబ్బంది ప్రసన్న, శ్రావణి, మమత రహమతుల్లా, సాదిక్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబటిపల్లి గ్రామంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నాటి మహనీయుల త్యాగఫలమే నేటి స్వతంత్ర వేడుకలు.

గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాల అంగన్వాడీలో ఘనంగా పతకావిష్కరణ.





**అక్షర విజేత ,మహదేవపూర్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ్ పూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ వద్ద కుల మతాలకి అతీతంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ చేతుల మీదుగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. గ్రామంలో గల అంగన్వాడీ సెంటర్ లో మరియు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం మోహన్ రెడ్డి చేతుల మీదుగా పతాకావిష్కరణ చేయడం జరిగింది. అనంతరం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వెంకట రాజం జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది. పాఠశాల ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి ప్రధానోపాధ్యాయులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల యొక్క సారాంశాన్ని సందేశాన్ని విద్యార్థులకు వివరించారు. తదుపరి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇటీవలే గోదావరిలో మరణించిన పట్టి వెంకటస్వామి కుమారులు పట్టి మధుసూదన్ ,శివ మహేష్ మరియు తొగరి రాజు కుమారుడు రక్షిత్ వారి జ్ఞాపకార్థం పాఠశాలలోని విద్యార్థులకు పెన్నులు అందించడం జరిగింది. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు . ఆనందోత్సవాల మధ్య గ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ గ్రామ పంచాయతీ సిబ్బంది. మహిళా సంఘాలు .గ్రామ ప్రజలు యువకులు వివిధ సంఘాల నాయకులు మహిళలు పాల్గొన్నారు.

# కృషి భవన్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత ఖమ్మం:-** కృషి భవన్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని వ్యవసాయశాఖసహాయ సంచాలకులు కొంగర వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79 ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో ప్రజల ఆశలకు అనుగుణంగా పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. విద్య, వైద్యం పేదల దరి చేరేందుకు ప్రత్యేకించి 50 శాతానికి పైగా ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగ పురోభివృద్ధికి మరింత కృషి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖాధికారులు నారాయణరావు, కిషోర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధానకార్యదర్శిరాయల రవికుమార్, పెన్షనర్లు పికోటేశ్వరరావు, దేశగానిసత్యనారాయణ, ఊడుగువెంకటేశ్వర్లు, పంతంగి వెంకటేశ్వర్లు, పివిఆర్కెప్రసాదరావు, అబ్రహం, రాజ్యలక్ష్మి, కార్యాలయ సిబ్బంది బాలరాజు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ ఇగ్నాటస్ స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు








**అక్షర విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ చర్చ్ గాగిల్లాపూర్ 28వ వార్డు సెయింట్ ఇగ్నిటస్ హై స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ.అనంతరం జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు సాగుతున్న సందర్భంగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం గాగిల్లాపూర్ లోని ఏపీఆర్ వెంచర్ లో కాలనీ సభ్యుల ఆహ్వాన మేరకు నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఐ సరళ, తాజా మాజీ కౌన్సిలర్లు సుధాకర్ రెడ్డి, శంకర్ నాయక్, మహేందర్ యాదవ్, ప్యాక్స్ డైరెక్టర్ జీతయ్య, సీనియర్ నాయకులు రంజిత్ రెడ్డి, రవీందర్ నాయక్, బీఆర్ఎస్ యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ యాదవ్, ప్రిన్సిపాల్ గాబ్రియెల్, మరియు నాయకులు, స్కూల్ సుబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# హేశ్వరంలో అంగరంగ వైభవంగా 79వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలు











**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలోని 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు స్థానిక పోలీస్ స్టేషన్, ఎమ్మార్వో ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్. కోర్టు ఆవరణ, రిజిస్ట్రేషన్ ఆఫీస్. గవర్నమెంట్ హాస్పిటల్, గ్రామపంచాయతీ. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ స్కూల్ కాలేజ్ ప్రైవేట్ స్కూల్స్ , కాలేజీ లలో మువ్వన్నెల జెండా ఆవిష్కరించి భారతదేశం పట్ల ఉన్న జాతీయతను చాటుకున్నారు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు. పోలీస్ సిబ్బంది. వివిధ స్కూల్ యజమాన్యం. పాల్గొన్నారు.

# పాపన్నపేట మండలంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట మండలములో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సతీష్ కుమార్, మండల పరిషత్ కార్యాలయం వద్ద డిఎల్ పి ఓ సురేషబాబు, పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేకఅధికారి సురేషబాబు, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, మండల వనరుల కేంద్రం వద్ద ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి డాక్టర్ అన్వర్, చేనేత సహకార సంఘం ఇంచార్జ్ అధ్యక్షులు పడిగే కృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద చైర్మన్ గునిశెట్టి మల్లేశం , కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి పార్టీ కార్యాలయం వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు, శ్రీవిద్య పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, వ్యవసాయ కార్యాలయం వద్ద నాగమాధురి, ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ నర్సింలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ఉత్తమ సేవలకు పోలీసులకు ప్రశంసా పత్రాలు









**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో రాష్ట్ర వెనుకబడిన తరగతుల చైర్మన్ నిరంజన్ పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నిజామాబాద్ జిల్లాలో పోలీసు శాఖలో తమ విధులలో ఉత్తమ ప్రతిభకనబర్చిన పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, పోలీసు కమిషనర్ సాయి చైతన్యతో కలిసి చైర్మన్ నిరంజన్ నిజామాబాద్ టౌన్ సిఐ శ్రీనివాస్ రాజు, బోధన్ టౌన్ సిఐ వెంకటనారాయణ, ట్రాఫిక్ సిఐ చందర్ రాథోడ్, ఎస్ బి ఎస్సై సంతోష్ రెడ్డి, 3వ టౌన్ ఎస్సై హరిబాబు, పోలీసు పీఆర్ వో ప్రేమ్ కుమార్, సీసీఎస్ కానిస్టేబుల్ నిలేష్ లతో పాటు ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, అధికారులు పాల్గొన్నారు.

# రాయికల్ మండల ప్రెస్ క్లబ్ జే.ఏ.సీ. ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత,రాయికల్ :** రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాత్రికేయులంతా కలిసి సమిష్టిగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుతో పాటు,వ్యక్తిగత కుటుంబ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు.అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట జగదీశ్వర్ గంగాధరీ సురేష్, సాయికుమార్ సింగిడి శంకరయ్య,పటేల్ నరేందర్ రెడ్డి,బొంగొని శ్రీనివాస్,ఏనుగంటి రవి,ఎండి రసూల్,వాసం లింబాద్రి, గన్నవరం గంగాధర్, సింగనీ శ్యాంసుందర్,కల్లెం శ్రీనివాస్,ఇమ్మడివిజయ్,లింబాద్రిగౌడ్, యాచమనేనికిరణ్ రావు, చెల్లిమెలమల్లేష్, రాజు,గంగాధర్, గంట్యాల ప్రవీణ్, తుంపెట రాజేష్,షాకీర్,రషీద్, ఎద్దండి జితేందర్ రెడ్డి, గట్టుపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు షాక్..

## మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన ఆవుసుల భవాని..

## కాంగ్రెస్ లో మహిళలకు గుర్తింపు లేదు..



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:** స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు షాక్ తగిలింది.. మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి అవుసుల భవాని రాజీనామా చేసింది.. శుక్రవారం పెద్ద శంకరంపేట లో ఉన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించింది.. సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైనప్పటి నుంచి పార్టీ సరియైన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు..ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కోసం ఒక మహిళగా ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లు అడిగానని ఆ సందర్భంలో ఎంతోమంది పెద మహిళలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చాను కాని కనీసం ఇందిరమ్మ కమిటీలో కూడా తన సొంత మండలమైన శంకరంపేట లో నా పేరు లేకపోవడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఏ విధమైన వివక్ష ఉందో నాయకులు నా రాజీనామాతో ఇప్పుడైనా గుర్తించాలని అన్నారు.. బీసీ మహిళనైన నేను జిల్లా అధ్యక్ష పదవిలో ఉండి కార్యకర్తలకు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానని ఆత్మాభిమానం చంపుకొని పార్టీలో ఉండలేనని తన రాజీనామాను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత కు తమ రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా పంపుతున్నట్లు తెలిపారు..

# మర్కూక్ పాఠశాలలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు







**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయులు జి.వెంకటేశం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరించారు.అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామంటే ఎందరో త్యాగమూర్తుల ఫలితం అని అన్నారు.1947 ఆగస్టు 15వ తేది భారతదేశానికి పవిత్రమైన రోజు భారతదేశం బ్రిటిష్ పాలన నుండి స్వాతంత్రం పొందింది,ఈరోజున స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మన దేశ ప్రజలు స్మరిస్తారు అన్నారు.అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో మండల పిఆర్ టియు అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు రమణారావు,మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,సుధాకర్ రెడ్డి,సతీష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పూలమాలను కూడ నోచుకొని భగత్ సింగ్



**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** భారతీయులను రెండు వందల సంవత్సరాలుగా దోపిడీకి గురి చేసిన బ్రిటిషర్ల చర నుండి విముక్తి చేసి భారత ప్రజల స్వాతంత్ర ఆకాంక్షను నిజం చేసిన సమరయోధులలో భగత్ సింగ్ ఒకరు 79వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాల్సిన మనకు కొన్ని సంఘటనలను చూస్తుంటే బాధగా అనిపిస్తుంది .. పెద్ద శంకరంపేట కేంద్రంలోని భగత్ సింగ్ విగ్రహం వద్ద 79వ స్వాతంత్ర వేడుకల సందర్భంగా కనీసం విగ్రహ ప్రాంగణంలో శుభ్రతగా ఉంచకపోవడం తో అధికారులు తీరుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.. కనీసం జెండా ఎగురవేయలేదు భగత్ సింగ్ విగ్రహం చుట్టూ శుభ్రతను ఉంచకపోవడం కేవలం భగత్ సింగ్ జయంతి వర్ధంతి నాడు దండలు వేసి శుభాకాంక్షలు చెప్పడం వరకే పరిమితమా అని పలువురు ప్రశ్నిస్తున్నారు కనీసం అధికారులు ఈ బాధ్యత లేదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు..

# తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్రర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** ఎమ్మెల్సీ కవిత కార్యాలయంలో 79 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ అవంతి రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి జిల్లా కన్వీనర్ అవంతి రావు మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పునరంకితం కావాలని ఆంక్షిస్తూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి ఆరోగ్య విభాగ కో కన్వీనర్ కుల్దీప్ కు ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ చీఫ్ గా సెలెక్ట్ అయినందుకు, అలాగే కమ్యూనిటీ మీడియేషన్ వాలంటరీ కోర్టు ద్వారా వచ్చినందుకు తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కుల్దీప్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ భరద్వాజ్, శ్యామల సాయి కృష్ణ, శోభవతి, కుల్దీప్, రాజేష్, హరీష్ యాదవ్, సందీప్, ఆకాష్, రమేష్ నాయక్, అరుణ్, దామోదర్, రాజశేఖర్, సరిత, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# మండల తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో శుక్రవారం రోజు 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తహశీల్దార్ ప్రవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని,ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే జెండా ఆవిష్కరించుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్,ఏఎస్ఐ రవీందర్,కానిస్టేబుల్ రాజిరెడ్డి,ప్రధానోపాధ్యాయులు వెంకటేశం,మండల పిఆర్టియు అధ్యక్షులు శ్రీనివాసరావు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేశం గౌడ్,మాజీ ఎంపిటిసి చైతన్య శంకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి నర్సింలు,మహేష్,సతీష్ గౌడ్,సుధాకర్ రెడ్డి,ఇమ్రాన్ గ్రామ నాయకులు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థుల కానుక...



**అక్షరవిజేత మామడ:** డెబ్బై తొమ్మిదవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండలంలోని కొరిటికల్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 2006-07 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ప్రాథమిక పాఠశాలలో ఒకటవ,రెండవ తరగతులు చదువుతున్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ కిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సాయితేజ,సంతోష్, శశికాంత్, నవీన్ లు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి భవిష్యత్తులో మరింత కృషి చేస్తామన్నారు.తద్వారా కష్టపడి చదివే విద్యార్థుల బంగారు భవిష్యత్ కలలను సాకారం చేయడానికి తమ వంతు పాత్ర ఉంటే పూర్వ విద్యార్థులైన తమకు ఒకింత గర్వకారణం గా ఉంటుందని అన్నారు. ఇందులో 2006-07 బ్యాచ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు,తదితరులున్నారు.

# 13వ డివిజన్ లో జాతీయ జెండా ఆవిష్కరించిన అక్బర్ నవాజ్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని 13వ డివిజన్ లో టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అక్బర్ నవాజ్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సారంగాపూర్ గ్రామ ప్రజలకు, నాయకులకు, అధికారులకు అనదికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సాగౌడ్, అజ్గర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పై కప్పు కూలిన సయ్యద్ గౌస్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయించిన ఆపద్బాంధవుడు.!

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట్ మండల కేంద్రంలోని చిన్న గొట్టిముక్కల గ్రామంలో సయ్యద్ గౌస్ ఇంటి పై కప్పు కూలిన విషయం తెలిసిన వెంటనే ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ కుటుంబానికి సొంత నిధుల నుండి 5000 లు ఆర్థిక సహాయం అందజేయించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు ,మాజీ ఎంపిటిసి దశరథ, పట్నం శ్రీనివాస్,వడ్ల పాపయ్య చారి, పట్నం రాహుల్,హుస్సేన్, భీమ్రావు, గుడ్డటి నర్సింలు, కర్రె నర్సింలు, గొల్ల ఆంజనేయులు, కర్రె సైదులు, షాబు , కుటుంబ సభ్యులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జెండా పండుగ కాకా నిర్వహించి సంఘ అధ్యక్షుడు దానప్ప గారి ఆగమయ్య, ఉపాధ్యక్షుడు, పేయ్యలా చెన్నయ్య, బంగారుగల్లు లాజర్, మాజీ అధ్యక్షుడు స్వర్ణ కంటి సంజీవ ,

## అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషకం



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఉన్నత పాఠశాల పదవ తరగతి లో మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మాజీ సర్పంచ్ కీత .రామారావు జ్యోతి. మొదటి స్థానం సాధించిన ఆవుల పావని కి ఐదు వేల నగదు బహుమతిని ఇచ్చారు. రెండు మూడు స్థానాలు సాధించిన తబిడ బోయిన. త్రివేణి. పిడమర్తి వివేక్ కు కిత. రామారావు జ్యోతి. పది వెలు సొసైటీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ .ఆరు వేలు రూపాయలు విద్యార్థులకు నగదు పారితోషకముగా అందించారు ఈ సందర్భంగా కీత. రామారావు మాట్లాడుతూ విద్యార్థుల అభివృద్ధి కొరకు తాను ముందుకొచ్చి నాకు తోచిన సహాయం చేశానని విద్యార్థులే రేపు ఎంతో పెద్ద చదువులు చదివి మన ఊరుకి దేశానికి పేరు తేవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సువర్ణ స్కూల్ చైర్మన్ బాధ రత్తమ్మ. గ్రామ పెద్దలు వీరరాఘవయ్య మామిడి వెంకటేశ్వర్లు కేత నాగరాజు ఉత్తినేని సోమయ్య నరసయ్య పెడమర్తి ప్రశాంతి నరేష్ అంజయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గోల్కొండ కోటలో మోగిన డప్పుల దరువు

### సతీష్ మ్యూజిక్ అకాడమీ మహిళా డప్పు బృందం



**అక్షర విజేత గరిడేపల్లి :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక గోల్కొండ కోటలో డప్పు దరువుల మోగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గోల్కొండ కోటలో నిర్వహించిన జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్మ్యూజిక్ అకాడమీ డప్పు కళా బృందం మహిళా డప్పు కళాకారులూ పాల్గొని చక్కని ప్రతిభను కనబర్చారు . తెలంగాణ రాష్ట్ర తరపున తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డా,,హరికృష్ణ మామిడి సహకారంతో. అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ కి కృతజ్ఞతలు తెలుపుకున్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గోల్కొండ కోటలో పాల్గొన్నా సతీష్ మహిళా డప్పు కళాకారులు కల్పనా, స్వరూప, భువన, అపర్ణ, నాగమణి, వీరబాబు, శోభన్, గంగ, వెంకటమ్మ, కుమారి, సంజయ్, నిర్మల తదితర హుజుర్నగర్ నియోజకవర్గం చెందిన కళాకారులూ పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు




**అక్షర విజేత గరిడేపల్లి :** మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ బండ కవిత, మండల పరిషత్ కార్యాలయంలో స్పెషలాఫీసర్ శ్యామ్ సుందర్ ప్రసాద్, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ చలికంటి నరేష్, సంఘమిత్ర భవన్ లో మండల అధ్యక్షురాలు వీరాకుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు నరేష్ మాధవరావు, పిఎసిఎస్ లో చైర్మన్లు జుట్టు కుండ సత్యనారాయణ, పెండెం ముత్యాలు విద్యుత్ కార్యాలయంలో ఏఈ సాయి కృష్ణ, వ్యవసాయ కార్యాలయంలో ఏవో ప్రీతం కుమార్ మండల వనరుల కార్యాలయంలో ఎంఈఓ చత్రు నాయక్, గ్రంధాలయంలో విజయభాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్ సరోజ, త్రిపురం అంజన్ రెడ్డి, పైడిమర్రి రంగనాథ్, పెండెం శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, రాంబాబు పీవో సురేష్, ఎపిఎం ధరావత్ అజయ్, జాన్ కాన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కు ఉత్తమ ప్రతిభ అవార్డు

### మంత్రి వివేక్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్ఐ



**అక్షరవిజేత,పాపన్నపేట :** ఉత్తమ ప్రతిభ పోలీసు సబ్ ఇన్స్ పెక్టర్ గా పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మెదక్ లో జరిగిన వేడుకలలో మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జి వివేక్ వెంకటస్వామి, కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ డివి శ్రీనివాస్ రావు ల చేతులమీదుగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఉత్తమ అవార్డ్ అందుకున్నారు. విధినిర్వహణలో అంకితభావం, ప్రజలతో మమేకమై ,శాంతి భద్రతలను పర్యవేక్షించడం, కేసులను చేదించడంతోపాటు తదితర అంశాలను పరిజ్ఞానంలోకి తీసుకొని పోలీసు ఉన్నత అధికారులు శ్రీనివాస్ గౌడ్ ను అవార్డుకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర కార్మిక ,ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.

## గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలోస్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు.!!




**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో నరసాపూర్లో గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సయ్యద్ నగర్ లో స్వతంత్ర దినోత్సవం వేడుకలు



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ పేట్-బశీరాబాద్ సయ్యద్ నగర్ కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించరు అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరణ చేసారు ఈ కారిక్రమంలో మిర్ కోసర్ అలీ ఖాన్, మిర్ అఫ్రోజ్ అలీ ఖాన్, గుమ్మడి మధుసూదన్ రాజు, నవీన్ ఆకుల, ఎమ్.డి యాసిన్ పాషా, ఎమ్.డి సలీం, అష్రఫ్ అలీ మరియు జమీల్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు

## నవగ్రహ శివలింగ ప్రతిష్టాపనకు దాతలు నగదు అందజేత



**అక్షర విజేత,గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో త్వరలో రానున్న కార్తీకమాసంలో ఆలయంలో నవగ్రహ శివలింగ విగ్రహ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాన్ని జరపనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు.ప్రతిష్టాపనకార్యక్రమానికి శ్రావణ శుక్రవారం సందర్భంగా గణపురం మండల కేంద్రానికి చెందినసందనివేదిత కుమారస్వామిదంపతులు రూ 20 000అదేవిధంగా మండ స్వప్న చంద్రమౌళి గౌడ్ దంపతులురూ.20,000ను ఆలయ కమిటీ అధ్యక్షులు కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.

## గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల ఆవరన లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు డాక్టర్ షేక్ రహనా పర్వీన్ ఆధ్వర్యంలో విభాగఅధిపతి జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ఉద్దేశించి విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగాల ఫలితం స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, వారి త్యాగాలను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గుర్తుచేసుకొన్నారు.. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు..

## విధుల్లో విశిష్ట ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ జి పాండు

### కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న కానిస్టేబుల్



**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ పోలీస్ స్టేషన్ సీఐ శ్రీ సీతారం, తెలిపిన ప్రకారం, కందుకూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ జి. పాండు రంగా రెడ్డి (%ూజ%-3010) నాన్ బెయిలబుల్ వారెంట్ల అమలులో విశిష్ట ప్రతిభ కనబర్చారు. ఆయన కృషికి గుర్తింపుగా, రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా సీఐ సీతారం, కానిస్టేబుల్ జి. పాండు రంగా రెడ్డిని అభినందించి, విధుల్లో ఇదే విధమైన ప్రతిభ కొనసాగించాలని ఆకాంక్షించారు,

## ఏడుపాయల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




### జాతీయ జండా ఎగురవేసిన ఈఓ చంద్రశేఖర్

**అక్షరవిజేత, పాపన్నపేట :** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ ఏడుపాయల వన దుర్గాదేవి ఆలయ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఈఓ చంద్రశేఖర్ జెండా వద్ద జాతీయ నాయకులకు అర్చకులతో ప్రత్యేక పూజలు నిర్వహించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో అలయసిబ్బంది సూర్య శ్రీనివాస్,శ్యామ్ రాజ్, ప్రతాపరెడ్డి,రవికుమార్, బ్రహ్మచారి, తదితర సిబ్బంది,ఆలయ పూజారులు, వ్యాపారస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా కార్యదర్శిగా జిట్టబోయిన సాంబయ్య



**అక్షర విజేత,గణపురం :** భూపాలపల్లి జిల్లా బీజేపీ నూతన కమిటీలను ప్రకటించింది.జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి కమిటీలను ప్రకటించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామ్ చందర్రావు ఆదేశాలతో నూతన కమిటీని ప్రకటించినట్లు జిల్లా అధ్యక్షులు తెలిపారు. గణపురం మండలానికి చెందిన జిట్టబోయిన సాంబయ్యను జిల్లా కార్యదర్శిగా ప్రకటించారు. జిల్లా నూతన కమిటీలో స్థానం పొందిన సాంబయ్య రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## దుండిగల్ తండా లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత దుండిగల్ :-** దుండిగల్ తండా -1 ప్రైమరీ స్కూల్ లో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ నాయకులు భీమ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. చిన్నారులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో వేడుకలకు అందం చేకూర్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ పలువురు నాయకులు, పెద్దలు ప్రసంగించారు. స్కూల్ పిల్లలకు మనే ఇండియా కంపెనీ ద్వారా యూనిఫామ్,షూస్ అందచేశారు ఈ కార్యక్రమం ప్రవీణ్ గాడిలా, బీజేపీ నాయకులు వెంకటేష్ నాయక్,దేవ్ సింగ్, వాసు, రోహిత్ యువత, మహిళలు, పిల్లలు పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** బోధన్ రూరల్ పోలీస్ స్టేషన్లో 79 వ స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా ఎస్సై మచ్చుందర్ రెడ్డి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సిఐ విజయబాబు, హెడ్ కానిస్టేబుల్ లింగమయ్య, కిషన్ కానిస్టేబుల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాతృభూమి కోసం ఎందరో మహానుభావుల ప్రాణాలత్యాగ ఫలితమే 'నేటి స్వతంత్ర భారత్ '

### ఘనంగా మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత రాయికల్ :** రాయికల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం '79 వ' స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ ఉదయ్ కుమార్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. కార్యక్రమం సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేశభక్తి కలిగి ఉండాలని ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగానే నేటి స్వతంత్ర భారత్ అని, మాతృభూమి కోసం వీరుల బలిదానాలతోనే నేడు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించుకోవడం జరిగిందన్నారు. రాయికల్ రక్షకభట నిలయంలో ఎస్సై సిహెచ్ సుధీర్రావు, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో బింగి చిరంజీవి, రాయికల్ పురపాలక సంఘంలో కమిషనర్ మనోహర్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాజీ ప్రజా ప్రతినిధులు పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత: చిగురుమామిడి :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలలో అయ శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ముద్దసాని రమేష్, మండల పరిషత్ కార్యాలయం లో ఎంపిడిఓ బాసం మధుసూదన్,పోలీసు స్టేషన్ లో ఎస్.ఐ సాయి కృష్ణ, సింగిల్ విండో కార్యాలయం లో చైర్మెన్ జంగా వెంకటరమణారెడ్డి, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ పావని తో పాటు గ్రామ పంచాయితీ లలో గ్రామ ప్రత్యేక అధికారులు,కార్యదర్శులు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అదే విధంగా కాంగ్రెస్,బీజేపీ,బిఆర్ఎస్, సిపిఐ పార్టీలు కూడా వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగరవేశారు.గ్రామాలలో కుల సంఘాలు, యువజన సంఘం నాయకులు జెండా ఎగర వేశారు.ఈ కార్యక్రమం లో యువకులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోచమ్మ దేవి విగ్రహ పునః ప్రతిష్టలో ఘనంగా కుంకుమ అర్చన

ప్రతిష్ట విగ్రహానికి వేద పండితుల మంత్రాలతో అభిషేకాలు.







**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** గడ్డ మల్లయ్య గూడ గ్రామ దేవత పోచమ్మ దేవి ఆలయ పునః నిర్మాణం, విగ్రహ ప్రతిష్ట లో భాగంగా ఘనంగా కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో గ్రామ దేవత పోచమ్మ దేవి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఘనంగా కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు వేద పండితుల మంత్రాలతో పాలతో, నీటితో, పుష్పాలతో, ధన్యంతో అభిషేకాలు చేశామని ఆలయ కమిటీ చైర్మన్ యారా వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# గణపురం పోలీస్ స్టేషన్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

సిఐ సిహెచ్ కర్ణాకర్ రావు





**అక్షర విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడ్డ సర్కిల్ ఇన్స్పెక్టర్ గణపురం పోలీస్ స్టేషన్ ఆవరణలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకను పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐ సిహెచ్ కర్ణాకర్ రావు పోలీసు లాంఛనాలతో జెండా ఎగర వేయడం జరిగింది. అనంతరం సీఐమాట్లాడుతూగణపురం ,రేగొండ,గోరి కొత్తపల్లి మండలాలకు సర్కిల్ గా నియమించినందుకు ఎస్పీ కిరణ్ ఖరే కి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల శాంతి, భద్రతలను సమర్థవంతంగా పనిచేస్తానని గణపురం ఎస్సై రేఖ అశోక్,పోలీస్ సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తానని అందరు సహకరించాలని కోరారు.

# ప్రమాదవశాత్తు బావిలో పడి మహిళా రైతు మృతి





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం ముత్యంపేట గ్రామానికి చెందిన సంత లక్ష్మి (44) శుక్రవారం ఉదయం 6 గంటలకు వాళ్ల యొక్క మక్క పంటకు కావలి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు ఒడ్డు నుంచి నడుస్తూ వస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి బావిలో పడి నీట మునిగి ఈత రాక ఊపిరాడక మరణించింది స్థానికుల ద్వారా సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు అడిగి తెలుసుకుని.మృతురాలి భర్త సంత అనంతరెడ్డి దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నరేష్ తెలిపాడు.

# గ్రామ ఖ్యాతిని చాటుతున్న బాల నృత్య కళాకారిణి 'అంజనా శ్రీ'



**అక్షర విజేత :** రాయికల్ మండలంలోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన బాల నృత్య కళాకారిణి బొమ్మకంటి అంజనశ్రీ ని గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం (యు.ఏ.ఈ) సభ్యులు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రభుత్వ పాఠశాల వేదికగా గ్రామ నాయకుల, విద్యార్థుల సమక్షంలో ఘనంగా ఆర్థిక సత్కారం చేశారు. ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదిలేదని,వికలాంగురాలైనప్పటికి అంజన శ్రీ ఆత్మస్థైర్యం కోల్పోకుండా గ్రామ,మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామ ఖ్యాతిని చాటుతున్న అంజన శ్రీ అందరికి ఆదర్శం అన్నారు. విద్యార్థులు అంజన శ్రీ లాగా తను ఎంచుకున్న కళలో రాణించి,తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా దుబాయ్ వారధి సంఘం సభ్యులు,నాయకులు కలిసి అంజన శ్రీ ని ఘనంగా శాలువాతో సత్కరించి రూ.10 వేల రూ.ల తో పాటు,జ్ఞాపిక, ప్రశంసపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,హేమలత,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్,మాజీ సర్పంచ్లు వాసరి రవి,దశమందంవెంకటేశ్వర్లు,బెజ్జంకి మోహన్,మాజీ ఉపసర్పంచ్ ఆర్మూరు నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం,మై విలేజ్ షో యు ట్యూబ్ ఫేం అంజిమామ,ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్,కిరణ్,ప్రతాప్,రమ,జ్యోతి,రామాలయ కమిటీ చైర్మన్ కోలరాజు,గ్రామ నాయకులు రాములు, తిరుపతి,వెంకటేష్,గ్రామీణ వైద్యులు బొమ్మకంటి అనిల్,యువజన సంఘాల సభ్యులు తదితరురులు పాల్గొన్నారు.

# స్వతంత్ర వేడుకలలో ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అనంత రెడ్డికి ప్రశంసా పత్రం

ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకున్న ఆర్డీఓ.



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** స్వాసంత్ర దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇబ్రహీంపట్నం ఆర్డిఓ అధికారి అనంతరెడ్డికి ఉత్తమ సేవలు అందించినందుకు గాను ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదగా ఉత్తమ అధికారిగా ప్రశంసా పత్రం అందజేశారు.

# రక్తదాన శిబిరంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పబ్బమహేష్ గుప్తా పి ఎం జి యువసేన సభ్యులు!!




**అక్షర విజేత ,శివంపేట :** నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరంలో శివంపేట మండల ఆపద్బాంధవుడు, సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా హాజరైనారు, పి యం జి యువసేన సభ్యులు రక్తదాన శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో శ్రీ చైతన్య హై స్కూల్లో 10 : 20 అయినా ఎగరని త్రివర్ణ పతాకం






**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం మండల్ కేంద్రంలోని శ్రీ చైతన్య హై స్కూల్ లో 10:20 వరకు ఎగురవేయని త్రివర్ణ పథకం స్వాతంత్ర దినోత్సవం రోజున శ్రీ చైతన్య హై స్కూల్ నిర్లక్ష్యం మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగరి గల్ల లాజర్, స్వర్ణ గంటి ఆకాష్, ప్రిన్సిపల్ ని నిలదీయగా జెండా ఎప్పుడైనా ఎగరవేయొచ్చు అని నిర్లక్ష్య సమాధానం చెప్పిన . స్కూల్ ప్రిన్సిపాల్, యజమాన్యం, పై కఠినమైన చర్య తీసుకోవాలని అధికారులను కోరుతున్న మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారుగల్ల లాజర్. ఆకాష్ ,

# చందుర్తిలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

జెండా ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...





**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** చందుర్తి మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పతాక ఆవిష్కరణ చేసే, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక పోలీస్ స్టేషన్ లో సిఐ వెంకటేశ్వర్లు, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్షుడు లింగాల లింగయ్య, టిఆర్ఎస్ పార్టీ జండా వద్ద మేకల ఎల్లయ్య, బిజెపి పార్టీ జెండా వద్ద మొకిలే విజేందర్, సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో శ్రీనివాస్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎల్. రాధ, గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, కుల సంఘ భవనాల వద్ద అధ్యక్షులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు స్వతంత్ర సమరయోధుల వేషధారణలతో, ఆటపాటలతో తీరంగా ర్యాలీని నిర్వహించి అందరినీ అలరించారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..





**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** చందుర్తి మండల కేంద్రంలోని ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగాల లింగయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వీట్లు పంపిణీ చేసి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల స్థాయి వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమంటో తోపాటు ప్రశంస పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు రాజూరి విష్ణు, బొట్లవార్ శ్రీనివాస్, వంకాయల కార్తీక్, మేడిశెట్టి మధు, మొయినుద్దీన్, నిశాంత్, రఘురాం, యాకోబ్, నాగరాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పోరుగు దేశంలో రెపరెపలాడిన మువ్వన్నేల జెండా..

డెన్మార్క్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు...

దేశభక్తి చాటుకున్న ప్రవాస భారతీయులు...





**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పొరుగు దేశమైన డెన్మార్క్ లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ప్రవాస భారతీయులు ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా నృత్యాలు, దేశభక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న వేములవాడ పట్టణానికి చెందిన పలువురు ప్రవాస భారతీయులు, తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ డెన్మార్క్ ప్రెసిడెంట్ ఉపేందర్, టెక్నికల్ మేనేజర్ పవన్ కుమార్ పబ్బ, అడ్వైజర్ బోర్డ్ మెంబర్ విశాలా పూర్ణిమ పబ్బ తోపాటు పలువురు ప్రవాస భారతీయులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి





**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినవి. 1964 71 సంవత్సరం లో గణపురం పాఠశాలలో విద్యను అభ్యసించిన నల్లు సూర్యప్రకాశ్ రెడ్డి విశ్రాంత బ్యాంకు ఉద్యోగి 2024 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ప్రథమ స్థానాన్ని పొందిన ఒక విద్యార్థిని ఒక విద్యార్థుడు ఒక్కొక్కరికి 12 వేల రూపాయలు నగదు బహుమతిని అందజేయడం జరిగినది.ఇట్టి నగదు బహుమతి అంజలి , అశోక్ విద్యార్థులు పొందడం జరిగింది. ఈ సంప్రదాయాన్ని ప్రతి సంవత్సరం కొనసాగిస్తానని ఆయన తెలపడం జరిగింది.

# టీఎన్జీవో కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత ఖమ్మం:-** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా టి ఎన్ జి ఓ కార్యాలయం లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు,కొణిదెన శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని ఫోరం ల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా కార్యవర్గం,ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరా చారి మరియు వారి కార్యవర్గం వివిధ శాఖల ఉద్యోగులు,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శులు బాలకృష్ణ,జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివంపేటలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయంల వద్ద 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆయా శాఖల అధికారులు జాతీయ జెండానుఎగురవేశారు. మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఎమ్మార్వో కమలాద్రి చారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, రక్షకభట నిలయంలో ఎస్సై మధుకర్ రెడ్డి, పిఎసిఎస్ కార్యాలయం వద్ద పిఎసిఎస్ సీఈవో మధు, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బుచ్చనాయక్, శాఖ గ్రంథాలయం వద్ద అర్చన, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కార్యదర్శి రమాదేవి, వివిధ కార్యాలయంల వద్ద వివిధ అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు.

# మల్యాల మండలంలో ఘనంగా 79 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** భారత 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం మల్యాల మండలంలో ఘనంగా నిర్వహించారు తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వసంత,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ రఘువరన్ మల్యాల గ్రామపంచాయతీలో ఈవో శ్రీకాంత్, మార్కెట్ యార్డులో బత్తిని మల్లీశ్వరి పోలీస్ స్టేషన్ మండలంలోని గ్రామపంచాయతీలలో కార్యదర్శులు స్పెషల్ ఆఫీసర్లు,సహకార సంఘాలు,ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల విద్యార్థుల ర్యాలీలు నిర్వహించి కార్యాలయాలు,వివిధ కుల సంఘాలు,అంబేద్కర్ సంఘ నాయకులు,యువజన సంఘాలు,వర్తక వాణిజ్య సంఘాలు జెండా ఎగురవేసి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా, అంబరాన్నంటిన స్వాతంత్ర సంబరాలు..





**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని అన్ని గ్రామాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్య సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు, తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వేణుగోపాల్, పోలీస్ స్టేషన్ లో సీఐ రవికుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో గోపాలకృష్ణ, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి ఆంగ్లయ్య నుండి విముక్తి లభించిందన్నారు. వారి జాగాలను స్మరించుకొని ప్రతి ఒక్కరూ వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. స్వతంత్ర పోరాటయోధుల స్ఫూర్తితో ప్రజాస్వామ్య విలువలను కాపాడడంలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత
శనివారం-16-ఆగస్టు- 2025

# విద్యార్థులు దేశభక్తి, పోటీతత్వం కలిగి ఉండాలి..

ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర...

పాఠశాలకు పూర్వ విద్యార్థులు సీసీ కెమెరాలు వితరణ...

స్కూల్ టాపర్ కు మెడల్, పారితోషికం...

ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీ విజేతలకు మెమొంటో, ప్రశంస అందజేత...







**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** విద్యార్థులు దేశభక్తి మరియు పోటీ తత్వాన్ని కలిగి ఉండాలని మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ ప్రదర్శనలు ఎంతగానో ఆకర్షించాయి. 1999-2000 విద్యా సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థులు మరియు ఇతర దాతల సహకారంతో పాఠశాలలో సీసీ కెమెరాలను ప్రారంభించారు. గత సంవత్సరం 10వ తరగతిలో 565 మార్కులు సాధించిన దొంతుల అనిరుద్ కు ప్రధానోపాధ్యాయుడు శరత్ చంద్ర (10,116), ఉపాధ్యాయులు అమర్నాథ్ (5,116 ), రవీందర్, స్వప్న (1000) లు పారితోషికం అందించగా, స్వామి వివేకానంద సేవా సమితి సభ్యుడు మోత్కుపల్లి మధు టెన్త్ లో మొదటి, ద్వితీయ, తృతీయ టాపర్ లకు సిల్వర్ మెడల్ అందించారు. మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగాల లింగయ్య, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు మెమంటో తోపాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. అనంతరం పాఠశాలకు వివిధ అభివృద్ధి పనులకు సహకరించిన వారిని పాఠశాల బృందం శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత, రాయికల్ :** రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ జే. తిరుపతిరావు సరస్వతిమాతకు, స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జ్యోతులను వెలిగించి జాతీయజెండా ఎగురవేసారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భరతమాత స్వేచ్ఛ కోసం మాతృభూమి రక్షణ కోసం ఎందరో మహానుభావుల త్యాగాలు, బలిదానాల ఫలితమే నేటి స్వాతంత్ర దినోత్సవము అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు. కాశ్మీర్ పహల్గాంలో జరిగిన తీరును కళ్ళకు కట్టినట్టుగా నృత్య రూపంలో ప్రదర్శించారు. మరియు శివాజీ శంభాజీ పాటకు నృత్యం చేసి చూపర్లను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జె.వేణుగోపాలరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పోషకులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలో ముందుండాలి

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యుల సత్తా చాటుదాం

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా







**అక్షర విజేత, తాండూరు :** ఆర్యవైశ్యులు రాజకీయ రంగంలో అత్యున్నత స్థానాలకు ఎదిగి ఆర్యవైశ్య కీర్తి ప్రతిష్టను దశ దిశలా చాచాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గుప్తా అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్యవైశ్య కళ్యాణమండపంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ, మహిళా సంఘం, యువజన సంఘం, వాసవి సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విశాలాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ రాజకీయ చైతన్య ఆత్మీయ సమ్మేళనంలో ప్రోగ్రాం కమిటీ ఆఫీసర్ తాళ్లపల్లి బాలేశ్వర్ గుప్తా తో కలిసి పాల్గొని మాట్లాడుతూ.... పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులు ఏకమైనప్పుడే రాజకీయ చైతన్యం లభిస్తుందన్నారు. ఆర్యవైశ్యులు ఓకే గొడుగు కిందికి వచ్చినప్పుడే ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు సామాజికంగా ఆర్థికంగా బలోపేతం కావడానికి ఆస్కారం లభిస్తుంది అన్నారు. సభలో జరిగిన ప్రోటోకాల్ రగడ తమను కలచివేసింది అన్నారు. ఆర్యవైశ్యులం అందరం అనే భావం ప్రతి ఒక్కరూ కలిగి ఉన్నప్పుడే ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోబోవున్నారు. మనం కలిసికట్టుగా ఉన్నప్పుడే ఆర్యవైశ్యులు బలోపేతం అవుతారన్నారు. మనలో ఆర్యవైశ్యులు ఎవరైనా పోటీకి నిలబడ్డప్పుడు మన ప్రత్యర్థి కూడా ఆర్యవైశ్యుడు అయి ఉంటే ఎవరో ఒకరు తప్పుకొని మన ఆర్యవైశ్యులను గెలిపించే దిశగా ముందుకు సాగాలన్నారు. ఏ ఆర్యవైశ్యునికి ఆర్థికంగా ఇబ్బంది కలిగిందని తెలిసిన మన ఆర్యవైశ్యులందరం ఏకతాటిపైకి వచ్చి అతన్ని ఆర్థికంగా బలోపేతం అయ్యే దిశగా చర్యలు తీసుకుందామన్నారు. మనలో ఎవరైనా రాజకీయంగా ఎదిగి సముచిత స్థానంలో ఉన్నప్పుడు అతన్ని ఆర్థికంగా గాని రాజకీయంగా గాని ఇబ్బంది పెడుతున్నట్లు మన దృష్టికి వస్తే మనందరం కలిసి మెలిసి మన ఆర్యవైశ్యునికి అండగా నిలుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా, ప్రోగ్రాం కమిటీ కన్వీనర్ వికారాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ గుప్తా , కొడంగల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్ గుప్తా, తాండూరు నగేశ్వర దేవాలయం మాజీ చైర్మన్ కుంచెం మురళీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపూర్ లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**అక్షరవిజేత,పాపన్నపేట :** వెంకటాపూర్ లో 79 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు కల్లేటి సంగమేశ్వర్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి హరికుమార్, అంగన్వాడీ కేంద్రం వద్ద టీచర్ వరలక్ష్మి లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, టీచర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు ఉదయం 7 గంటల 30 నిమిషాలకు అధ్యక్షుడు ఎన్విటి సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు. అనంతరం ఎస్బిఐ దేవరకొండ శాఖ నందు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల భవనమునందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు అనంతరం వారు మాట్లాడుతూ ఒక వ్యక్తి లేదా సమూహం సమాజంలో వివక్ష లేదా పక్షపాతం లేకుండా జీవించగలగడం.స్వాతంత్ర్యం అనేది ఒక వ్యక్తి లేదా సమూహం తమకు తాముగా నిర్ణయాలు తీసుకోవడానికి వారి జీవితాలను నియంత్రించడానికి అవసరమైన హక్కు. ఇది వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి సంక్షేమానికి చాలా ముఖ్యమైనది అన్నారు. స్వాతంత్రం తెచ్చే పెట్టిన అమరవీరులని మరవరాదని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన%ౌ

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..

జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు...

ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ప్రశంస పత్రాలు పంపిణీ...

లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ...







అక్షర విజేత, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి : దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్యాంప్ ఆఫీస్, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలోని మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య వేడుకలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ..జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు ప్రశంసా పత్రాలు పంపిణీ చేసి, అభినందించారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ..జిల్లాలోని 495 మంది ముస్లిం మహిళలు, ఏడుగురు క్రిస్టియన్ మహిళలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు కలిసి పంపిణీ చేశారు.

# స్వర్గీయ చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి



**అక్షర విజేత కృష్ణ :** నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మండల నాయకులు... కృష్ణ మండలంలోని గుడేబల్లూర్ గ్రామం టై రోడ్డులో చిట్టెం నర్సిరెడ్డి వర్ధంతి సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల నాయకులు శివరాజ్ పాటిల్, మాజీ సర్పంచ్ వై.శివప్ప,రాజప్ప గౌడ, విజప్ప గౌడ అమర్ కుమార్ దీక్షిత్,బర్మానోళ్ల సురేష్ గౌడ్,గిరి జోష్, జిందప్ప, హన్మంతు, భీమ్,రవి కుమార్, సురేష్,గిర్నీ శంక్రప్ప, సురేష్, కృష్ణయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చల్వాయి దళితవాడలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా... ములుగు జిల్లా, గోవిందరావుపేట మండలం, చల్వాయి గ్రామంలో ఎస్సీ కాలనీ తూర్పు వాడలో మొదటిసారిగా దళితులు ఎంతో ఉత్సాహంతో స్వాతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమం గనపాక సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఎస్సీ కాలనీ వాసులు ఎంతగానో సంతోషం వ్యక్తం చేశారు. 79 సంవత్సరాల తర్వాత మాలాంటి దళిత వాడలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు జరపడం చాలా సంతోషంగా ఉందని వాళ్లు ఆనందాన్ని వ్యక్తపరిచారు. గణపాక సుధాకర్ మాట్లాడుతూ, దళితులు వివిధ రంగాలలో ముందంజ ఉండాలని కులాలకు మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఈ యొక్క గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవాలని ఇలాంటి విభేదాలు లేకుండా ప్రజలందరూ సుఖ సంతోషాల తో అన్యోన్యతగా కలిసి ఉండాలని దళితులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రచించి అందులో దళితులకు ప్రత్యేకమైన స్థానాన్ని కల్పించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు రాజ్యాంగం విలువలను కాపాడి రాజ్యాంగం యొక్క సూచనలను పాటిస్తూ ప్రజలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని తారతమ్యాలు లేకుండా ఉండాలని కోరుకుంటూ ఈస్ట్ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు రాజు, కారపాటి వెంకటస్వామి, పారునందుల సమ్మక్క, ఎర్రమల్ల శ్యామ్, కారపాటి సారయ్య, సాలయ్య, కృష్ణా రంజిత్, మంగ తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ మండలంలోని పలువురికి ఉత్తమ ఉద్యోగ అవార్డు

స్పీకర్, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న

ఉత్తమ ఏఈఓ సౌమ్య

ఎనర్జీఎస్ ఈసి నరసింహారెడ్డి





**బషీరాబాద్ ఆగస్టు 15 అక్షర విజేత, :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం కాశీంపూర్ క్లస్టర్ ఉత్తమ ఏఈఓగా, (వ్యవసాయ విస్తరణ అధికారి) బషీరాబాద్ మండల్ ఎనర్జీఎస్ ఈసి (ఇంజనీరింగ్ కన్సల్టెంట్) నరసింహారెడ్డి ఉత్తమ అవార్డు పొందారు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ,పరిగి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిలచేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ మేము చేసినటువంటి సేవకు గుర్తింపుగా ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నా క్లస్టర్లో రైతులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తానని పేర్కొన్నారు ఈ అవార్డుతో మాకు ఇంకా పని భారం పెరిగిందని అన్నారు. ఎనర్జీ ఎస్ కూలి పనిలో ఎటువంటి లోపాలు లేకుండా చూస్తామని అన్నారు ఏవైనా సమస్యలు ఉన్న వెనువెంటనే నా వంతుగా పరిష్కారమయ్యేటట్లు చూస్తానని అన్నారు.ఈ అవార్డు అందుకున్న సందర్భంగా మండల వ్యవసాయ అధికారులు వారి సిబ్బంది, ఎనర్జీ ఎస్ మండల అధికారులు వారి సిబ్బంది, బంధుమిత్రులు అభినందలు తెలిపారు.

# మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క





**అక్షర విజేత ములుగు ప్రతినిధి :** ములుగు మంత్రి క్యాంప్ కార్యాలయంలో జాతీయ పతకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు అధికారులకు, సిబ్బంది, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు హాజరైన జువ్వాడి నర్సింగరావు



**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి :** ఎందరో మహానుభావులు దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మన ప్రెస్ క్లబ్ కోరుట్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్, హాజరయ్యారు.. మన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శుల కోరిక మేరకు జువ్వాడి నర్సింగరావు జెండా ఆవిష్కరణ చేసి మన ప్రెస్ క్లబ్ పాత్రికేయులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసిన ప్రభుత్వ గడి పాఠశాల చిన్నారులకు జువ్వాడి నరసింగ రావు మన ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఉరుమడ్ల శ్రీనివాస్ కత్తిరాజ్ శంకర్ లు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం పిలవగానే వచ్చిన నాయకులకు పాత్రికేయులకు ఆత్మీయులు అందరికీ మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మిఠాయిలు తినిపించి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో కోరుట్ల ప్రెస్ క్లబ్ బ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు గోడికె రాజు, చవుల నవీన్, వంగ ప్రభాకర్, నేటి సాక్షి బ్యూరో రాధారపు నరసయ్య, మా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీరాజమ్,, ప్రధాన కార్యదర్శి పెడిమల్ల రాజు, తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్, మిట్టపల్లి వెంకటరమణ, అలీ, మన ప్రెస్ క్లబ్ సలహాదారులు శోభన్ రావు ఉపాధ్యక్షులు సైదుగంగాధర్, గిన్నెల శ్రీకాంత్, బద్రి సుజన్ కుమార్, బచ్చు వంశీకృష్ణ, వన తరపుల సంజీవ్, చిట్యాల గంగాధర్, జంగిలి గంగ నరసయ్య, జాగిలం కరుణాకర్, దయా మదన్ ,రాధాకృష్ణ, గుడిసె కోటేష్ , కట్టెకోల సురేష్, కోడూరి ప్రేమ్, వెంకట్ రెడ్డి భార్గవ్, శేఖర్ తదితరులున్నారు..

# ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షర విజేత కృష్ణ :** మండలంలోని 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి,పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎస్ఎం నవీద్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్,ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా గ్రామాలలో యూనియన్ సంఘం నాయకులు జెండా కార్యక్రమాలు ఘనంగా నిరహించారు ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు,ఆయా ప్రైవేట్ పాఠశాలలో ప్రిన్సిపల్స్, కరస్పాండెంట్, అంగన్వాడీ కేంద్రాలలో అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులు పురవీధుల నుండి ర్యాలీ చేస్తూ బోలో భారత్ మాతాకీ జై అంటూ.... జై జవాన్....జై కిసాన్ అంటూ నినాదాలు చేస్తూ హర్గర్ తిరంగా ర్యాలీలు నిర్వహించారు.

## గ్రామ ప్రజలకు స్వాతంత్ర్యదినోత్సవ శుభాకాంక్షలు

గిరిగళ్ళ చిన్న మాణిక్యం, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు



**అక్షర విజేత, చేవెళ్ల :** స్వతంత్ర దినోత్సవం సందర్బంగా కందవాడ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గ్రామ నాయకులు, యూవకులు మరియు కార్యకర్తలతో కలిసి గ్రామంలోని అంబేద్కర్ భవన్ ఆవరణలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా పరాయి పాలన అంతమై మనం సంతోషంగా ఉన్నామని, వారి త్యాగాలకు ఎంతో రుణపడి ఉండాలని కోరుకుంటూ గ్రామ ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సోలిపురం బాల్వంత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కావలి రవిధర్,శేరి సాయిరెడ్డి అరుణ్, శేఖర్, నవీన్ కుమార్,బండ మహేందర్ నర్సింలు, మహేందర్,కుర్వ సత్యనారాయణ, గౌడ్ల సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రాంపురం గ్రామంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుక



**(అక్షర విజేత పెబ్బేర్) :** పెబ్బేరు మండలం రాంపురం గ్రామంలో గ్రామ సర్కిల్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు దేశ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సహదేవుడు ముదిరాజు సత్యనారాయణ రెడ్డి రామ్మోహన్ రెడ్డి పురుషోత్తం కాశన్న,భగవంత్,రాముడు,జంగల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమానికి ఒక లక్ష రూపాయలు విరాళాలం

తంగడిపల్లిలో ఆంజనేయ స్వామి దేవాలయానికి చివరి రోజున అన్నదాన కార్యక్రమానికి ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ ఒక లక్ష రూపాయలు విరాళాలం



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల మండల పరిధిలోని తంగడిపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయం చివరి రోజున ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ అన్నదాన కార్యక్రమానికి వి రాళంగా ఒక లక్ష రూపాయలు అందజేసారు ఈసందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం అనేది హిందువుల సంప్రదాయంగా వస్తుందని,ఇటువంటి కార్యక్రమాల ద్వారా పుణ్యఫలం సిద్ధిస్తుందని ఉద్ఘాటించారు. ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఎలిగేటి జంగారెడ్డి ఫ్యామిలీ వారికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనూష సత్తయ్యగౌడ్,రాములు గౌడ్,చంద్రయ్యగౌడ్ ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి , ఎలిగేటి సురేందర్ రెడ్డి ఎలిగేటి రాజేందర్ రెడ్డి గోంగుపల్లి శ్రీపాల్ యాదవ్ సుధాకర్ గౌడ్ ఎలిగేటి శ్రీనివాస్ రెడ్డి ఎలిగేటి జనార్దన్ రెడ్డి గోపాల్ రెడ్డి మల్లవాద రవీందర్ గౌడ్ మూల మల్లు శ్రీనివాస్ గౌడ్ ఎలిగేటి శ్రీనివాస్ రెడ్డి తంగడపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గోపాల్ విష్ణువర్ధన్ రెడ్డి బండ శేఖర్ గొల్లగూడెం శ్రీనివాస్ రెడ్డి షాబాద్ కృష్ణయ్య గౌడ్ మూలమల్లు ప్రభు షాబాద్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో యోధులు చేసిన పోరాట ఫలం స్వాతంత్ర్యం

డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్






**అక్షర విజేత వరంగల్ బ్యూరో :** శుక్రవారం హన్మకొండ జిల్లాలో నయీమ్‌నగర్ లో నారాయణ కార్పొరేట్ విద్య సంస్థలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగినవి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ హాజరై పతకవిష్కరణ చేశారు అనంతరం మాట్లాడుతూ... దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహోన్నతుల త్యాగాలను స్మరించుకుంటే దేశానికి తలమానికంగా ఎదగాలన్నారు, అనంతరం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సందర్భంగా దేశభక్తి ఉట్టిపడేలా విద్యార్థులచే నిర్వహించిన స్వాతంత్ర్యకథ ప్రదర్శనలు ఆహుతులను అల రింపజేసాయి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి అశ్విని కో ఆర్డినేటర్ సాయి కృష్ణ శ్యామల లక్ష్మి శ్రవణ్ అకాడమిక్ డీన్ రాజశేఖర్ సి ఓ బ్రాంచ్ అకాడమిక్ డీన్ సంపత్ ఏ ఓ ఎండి అడిల్ వైస్ ప్రిన్సిపాల్ అనూష కరుణశ్రీ,అకౌంటెంట్ స్మార్ట్ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్వర్యంలోని గణంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

పామెన మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ళ మున్సిపల్ పరిధిలో పామెన వార్డు లో పామెన మాజీ సర్పంచ్ దావల్ గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహాన్ని పూల మాలలు వేసి జాతీయ జెండా ఎగరేశారు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగ ఫలం స్వతంత్ర భారతం వారి త్యాగాలను స్మరించుకుంటూ నేడు స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న దేశ ప్రజలకు అందరికీ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎం కృష్ణ కె బాబు జి రమేశ్ అశోక్ పోషయ్య జనార్దన్ మరియు కృష్ణ రాజేశ్ వినోద్ ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేయడం జరిగింది

## జోగన్ పల్లి గ్రామంలో ఘనంగా 79 స్వతంత్ర దినోత్సవ వేడుకలు





**అక్షరవిజేత, కోరుట్ల ప్రతినిధి:** 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో బస్టాండ్ దగ్గరలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించిన సైదుగంగాధర్.. ఈ కార్యక్రమంల లో గ్రామ కార్యదర్శి ఎండి ఆకీమ్, దుంపల రాజనర్సయ్య, ఇంద్రాల హరీష్, బిటుకు సహదేవ్, తేలు శ్రీనివాస్, సైదు రాజేశం, తేలు రాజకుమార్,భూమి గంగాధర్, పోతవేణి మధు, ముత్తెపు రాజశేఖర్, వేల్పుల అంబేద్కర్, సైదు వివేక్, పోతవేణి శేఖర్,తేలు రంజిత్, సట్ట మహేష్, తునికి రతీష్, సామ నాగేశ్వర్ రెడ్డి, తేలు కిషన్, రాజేశం, జి అరుణ్, భూమి స్వామి, నక్క నరసయ్య, సట్ట రాజేష్, అశోక్,యూత్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంప్లాయిస్ గాఎంపికైన ఇద్దరు వెంకటేశ్వర్లకు అభినందనలవెల్లువ





**అక్షర విజేత నర్సింహులపేట :** ప్రతి సంవత్సరం ప్రభుత్వం జాతీయ పండుగలను పురస్కరించుకొని ప్రకటించే ఉత్తమ ఎంప్లాయిస్ అవార్డు లు నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన దాసరోజు వెంకటేశ్వర్లు (ఆర్టీసీ తొర్రూర్ డిపో ఉత్తమ మెకానిక్) నర్సింహులపేట పంచాయతీ కార్యదర్శి కొచ్చెర్ల వెంకటేశ్వర్లు ఉత్తమ ఎంప్లాయిస్ గా ఎంపిక కాగా ఎంపికైన, వీరిని బంధుమిత్రులు, తోటి ఎంప్లాయిస్ అభినందనలతో హర్షదిరేఖాలతో ముంచేత్తారు.

# మువ్వన్నెల రెపరెపలు





**అక్షర విజేత నర్సింహులపేట :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో తహశీ ల్దార్ కార్యాలయంలో రమేష్ బాబు, మండల పరిషత్ కార్యాలయంలో బి. రామ్మోహన రావు, పెనుగొండ రాధిక, రక్షక భట నిలయంలో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాలోతు సురేష్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ సంపేట రాము, అంబేద్కర్ స్వాప్న వద్ద అధ్యక్షులు ఎర్ర వెంకట్రాం నర్సయ్య, మండల విద్యాశాఖ కార్యాలయంలో రమేష్, ఇందిర క్రాంతి కార్యాలయంలో మండలమహిళ సమాఖ్య అధ్యక్షురాలు కదురు జ్యోతి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి జి. వినయ్ కుమార్, బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు ఎం.డి భాజామీయా, వెంకటేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడు దూరు యాకయ్య, గాంధీ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి కొచ్చెర్ల వెంకటేశ్వర్లు, కస్తూర్భా బాలికల విద్యాలయంలో ప్రధానోపాధ్యాయురాలు స్వప్న, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ నర్సింహా రెడ్డి, మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు అన్ని గ్రామాలలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ పతాకవిష్కరణ గావించారు.

## ఉత్తమ, సేవ పతకాలు, ప్రశంస పత్రాలు పొందిన వారిని అభినందించిన: జిల్లా ఎస్పీ



**అక్షర విజేత కృష్ణ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖలో ఉత్తమ సేవలు అందించిన పోలీసులకు ఉత్తమ సేవా పథకాలు రావడం జరిగింది అని వారు నారాయణపేట జిల్లాలో ఏడు మంది పోలీసులు సేవ పథకాలను వరించారు వారు సేవా పతకాలు వరించాయి. అలాగే జిల్లా వ్యాప్తంగా 26 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి పోలీస్ శాఖలో ఉత్తమ సేవలందించినందుకు ప్రశంసా పత్రాలను ఎంపికైనా పోలీసులకు పోలీస్ పరేడ్ మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా మంత్రి వాకిటి శ్రీహరి, జిల్లా కలెక్టర్ ఎస్పీ, ఎమ్మెల్యే, చేతుల మీదుగా అందుకున్నారు. వారిని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు అభినందించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో మున్ముందు ప్రజలకు మంచి సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు.

## గిరిజన గురుకులంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

విద్యార్థులు స్వీయ క్రమశిక్షణ

పెంపొందించుకోవడం.

మానవ వనరులను సక్రమంగా వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగడం .

భారత దేశం మన సంస్కృతి, మన విలువలు, మన భాషలు.

స్వాతంత్రం అంటే కేవలం స్వేచ్ఛ కాదు సమాజ అభివృద్ధికి మన వంతు కృషి చేయడం.







**అక్షర విజేత ఆదిలాబాద్ టౌన్:** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ప్రిన్సిపల్ ఆర్ గోవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విశిష్టఅతిథిగా కుంద పోతా వర్ధం సైతం లెక్చరర్‌ చేయకుండా జాతీయ గీతాలాపన చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులను నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మన దేశం కోసం తమ ప్రాణాలు అర్పించిన మహనీయులను గౌరవంగా స్మరించుకుంటూ, 79వ స్వాతంత్ర దినోత్సవం మన భారతదేశం అనేది కేవలం భౌగోళిక సరిహద్దులు కాదు ఇది మన సంస్కృతి, మన విలువలు, మన భాషలు, మన ఆత్మ గౌరవం కలిసిన పవిత్రభూమి అని. 1947లో మనకు వచ్చిన స్వాతంత్ర్యం, కేవలం ఒక కానుక కాదని, ఇది ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, పట్టుదల, ధైర్యసాహసాల ఫలితమని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు విద్యలో ముందుండాలని, సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు చేయాలని, దేశానికి సేవ చేయాలని అన్నారు. స్వాతంత్ర్యం మన హక్కు మాత్రమే కాదు, అది మన బాధ్యత అని మన దేశం కోసం కష్టపడటం, న్యాయం, సమానత్వం, సోదరభావం పాటించడం ఇవన్నీ నిజమైన దేశభక్తి లక్షణాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవర్ధన్, స్పోర్ట్ ఫ్లీస్ కోఆర్డినేటర్ మారుతి శర్మ వైస్ ప్రిన్సిపల్ శ్రీలత ఉపాధ్యాయులు గిరి సతీష్ , స్వరూప, విజయలక్ష్మి నిషాత్ విద్యార్థులు మరియు స్టార్ 50 విద్యార్థినిలు బోధనేతర సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా....





**అక్షరవిజేత, దేవరకొండ** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనం నందు శుక్రవారం ఉదయం 7 గంటల 30 నిమిషాలకు అధ్యక్షుడు ఎన్నిటి సభ్యులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు. అనంతరం ఎస్బిఐ దేవరకొండ శాఖ నందు, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల భవనమునందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినారు.అనంతరం వారు మాట్లాడుతూ ఒక వ్యక్తి లేదా సమూహం సమాజంలో వివక్ష లేదా పక్షపాతం లేకుండా జీవించగలగడం. స్వాతంత్ర్యం అనేది ఒక వ్యక్తి లేదా సమూహం తమకు తాముగా నిర్ణయాలు తీసుకోవడానికి మరియు వారి జీవితాలను నియంత్రించడానికి అవకాశమైన హక్కు ఇది వ్యక్తిగత మరియు సామాజిక అభివృద్ధికి మరియు సంక్షేమానికి చాలా ముఖ్యమైనది అన్నారు. స్వాతంత్ర్యం తెచ్చి పెట్టిన అమరవీరులని మరవరాదని దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్ కోశాధికారి కృష్ణ కిషోర్ ఎస్బిఐ చీఫ్ మేనేజర్ ఫణింద్ర, తాళ్ల సురేష్, పీజీ శాంసన్, రాజకుమార్ రెడ్డి, ఎన్ వెంకటరామ్, సముద్రాల వెంకన్న, వేణు, అమరేందర్, ఆంజనేయులు, సతీష్ గౌడ్, మాకం మహేష్, చంద్రశేఖర్, వంగూరు వెంకటేశ్వర్లు, నరేష్, జగదీశ్వర చారి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు, శ్రీను, సాయి, శాంతా నాయక్, రాజకుమార్, చక్రపాణి, శ్రీకాంత్, కలమ్మ, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగుల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, ప్రభాకర్, లతీఫ్, జి వెంకట రెడ్డి, సల్మాన్, పుతిలి బేగం, ఖాసిం, ప్రవీణ్ కుమార్, రాంబాబు పాల్గొన్నారు.

## దేవరకొండ పెన్షనర్స్ భవనంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుక....







**అక్షరవిజేత, దేవరకొండ :** స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సేవాసదనంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుక సందర్భంగా సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కోశాధికారి వంగునూరు లింగయ్య జాతీయ పతాక ఆవిష్కరణ చేసినారు. అనంతరం జాతీయ గీతాలాపన చేసినారు. తరువాత జరిగిన సమావేశం సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. కార్యదర్శి,అంకం చంద్రమౌళి,కోశాధికారి వంగునూరు లింగయ్య మాట్లాడుతూ మన భారత దేశ స్వాతంత్ర్యము కొరకు ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళు లు అర్పిస్తూ వారి త్యాగాలను కొనియాడినారు. ఈ సందర్భంగా సంఘ భవన నిర్మాణ నిధికి చనగాని ఈదయ్య రిటైర్డ్ స్కూల్అసిస్టెంట్ రూపాయలు 10,116 అందజేసినారు. వారికి ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ కృతజ్ఞతలు తెలియజేసినారు. మిత్రులు కర్నాటి వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎస్. ఏ. యస్ నందులాల్ ఎస్పై.ఇరుగదిండ్ల జగన్ వెటర్నరీ భవన నిర్మాణ నిధికి విరాళాలు ప్రకటించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కందర్ల నారాయణ రెడ్డి, ప్రచార కార్యదర్శి పాండిమర్రి సత్యమూర్తి, ఉపాధ్యక్షురాలు పడమటి శాంతకుమారి, కార్యనిర్వాహక కార్యదర్శులు గంధం వసంత, కార్యవర్గ సభ్యులు గుమ్మడపల్లి కోటయ్య, ముషిని వీరయ్య సభ్యులు 40మంది పాసలుగొన్నారు.

## అవని జూనియర్ కాలేజీలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...





**అక్షర విజేత, కమలాపూర్ :** హనుమకొండ జిల్లా, హసన్ పర్తి మండల పరిధిలో స్థానిక భీమారంలోని అవని జూనియర్ కాలేజీలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ముందుగా అందరికి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు...రెండు శతాబ్దాల పాటు విదేశీయుల నిరంకుశ పాలనలో నలిగిన మన జాతి, స్వేచ్ఛా వాయువులు పీల్చిన మహోత్తరమైన రోజు ఇది, మహాత్మా గాంధీ, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అమర వీరుడు భగత్ సింగ్, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అంబేద్కర్ లాంటి, మహోన్నతుల నాయకత్వంలో, ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా, బ్రిటిష్ వాళ్ళ నుండి విముక్తి కలిగి, మన దేశానికి స్వాతంత్ర్యం లభించింది..డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న మన దేశ రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా భారత దేశాన్ని నిలబెట్టింది... మన అకాంక్షలకు అనుగుణంగా సమస్యలను పరిష్కరించుకునే ప్రజాస్వామ్య దేశాన్ని మనం నిర్మించుకున్నాము.. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య%&%, ప్రజలస్వేచ్ఛ, లౌకిక వాదం, సౌభ్రాతుత్వం కొరకు పోరాడి ప్రాణ త్యాగం చేసిన మహనీయులందరికీ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు... ఈ కార్యక్రమంలో అవని జూనియర్ కాలేజ్ చైర్మన్ జక్కుల శ్యాంప్రసాద్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ బొంపల్లి రాజ్, డైరెక్టర్ ఎర్ర రమేష్, సంతోష్, తోట రఘు, రాజ కుమార్, జక్కుల యాకాంతం, దయాకర్, రాజు, మరియు లెక్చరర్స్ రమేష్, విష్ణు వర్ధన్, చిరంజీవి, సంతోష్, కిరణ్, ప్రశాంత్ రెడ్డి, వంశీ, రాకేష్, రామరాజు, శారద, రాధిక, అనూష, అరుణ, సాయి ప్రసన్న, మానస, మరియు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు...

## ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న లైన్మెన్

శేరి వేణుగోపాల్



**అక్షర విజేత మెదక్ :** విద్యుత్ శాఖలో ప్రతిభ పూరిత సేవలు ప్రావీణ్యం అంకిత భావాని ప్రతిబింబిస్తూ లైన్మెన్ వేణుగోపాల్ కృషి క్రమశిక్షణ గుర్తింపునిచే ఈ ఏదాది ఉత్తమ ప్రతిభ అవార్డు మెమెంటో జిల్లా విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మెదక్ అందజేశారు ఈ అవార్డు నా వ్యక్తిగత విజయం మాత్రమే కాదు నా టీం సహకార ఫలితం ఈ గుర్తింపు నాకు మరింత బాధ్యత పెంచింది విద్యుత్ సేవలు మరింత మెరుగుపరచడం కోసం పని చేస్తాను అన్నారు

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com